PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 250 friday 28-08-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు వార్త సంధ్య టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
గ్రేటర్ హైదరాబాద్ మరియు రంగారెడ్డి
జిల్లాలోని అన్ని డివిజన్, మండలాలలో కావలెను.

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు మండల స్థాయి విలేకరులు కావలెను.


ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7369122101 vaarthasadhya@gmail.com

9951751662 epaper.vaarthasadhya.com

13-22/43, Plot No:203, VV Nagar Colony, Gaddiannaram, Ranga Reddy Dist. - Hyderabad, Telangana 500060

## నేపాల్‌కు మరో వరద ముప్పు..!



- 72 గంటల్లో బ్యారియర్ సరస్సు ఉప్పొంగే ప్రమాదమని చైనా హెచ్చరిక
- ఇప్పటికే వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు కొత్త ఆందోళన
- మరో 3 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు చేరే అవకాశం
- సరస్సు నీటిమట్టంపై నిరంతర పర్యవేక్షణలో అధికారులు
- నేపాల్ వరద మృతుల సంఖ్య 359కు చేరిక.. కొనసాగుతున్న సహాయక చర్యలు

02

## అవి దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి



- డ్రోన్లు, క్షిపణుల యుగంలోనూ యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యం తగ్గలేదు
- సరిహద్దుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు ఉక్కు గోడల్లా నిలుస్తాయి
- శత్రువులకు సింహస్వప్నం.. సైనికులకు ధైర్యాన్నిచ్చే యుద్ధ ట్యాంకులు
- జబల్‌పూర్‌లో రూ.472 కోట్లతో ట్యాంకుల మరమ్మతుల కేంద్రానికి శంకుస్థాపన
- ఏటా 80 ట్యాంకులకు మరమ్మతులు చేసే సామర్థ్యంతో కొత్త కేంద్రం

02



### బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు

## గుంటనక్క కుట్ర

- మెదక్ ఎమ్మెల్యేలతో రహస్య మంతనాలు.. కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం
- అటు గుంపుమేస్త్రీ, ఇటు బీజేపీతో దోస్తానా?
- మంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రా వ్యాపార సంస్థలతో రూ. వేల కోట్ల పాల వ్యాపారం
- గుంటనక్క, గుంపు మేస్త్రీ మధ్య లండన్ లో లలూచీ
- లండన్ మీటింగ్ వివరాలు ఒక్కొక్కటిగా టీఆర్ఎస్ బయటపెడుతుంది
- ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నాడు
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ :

బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు

-మిగతా 2 లో



## క్రీడలే వికసిత్ భారత్‌కు బలం

- ఖేలో ఇండియా.. క్రీడా ప్రతిభకు అద్భుత వేదిక
- యువశక్తిని దేశ నిర్మాణానికి మళ్లించడమే లక్ష్యం
- ఒలింపిక్స్ లో భారత్ పాల్గొనని క్రీడల్లోనూ పట్టు సాధించాలి
- స్క్రీన్ల కంటే క్రీడా కేంద్రాలు.. ప్లేస్టేషన్ల కంటే మైదానాలే ముఖ్యం
- ఖేలో ఇండియా సంవాద్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ:

దేశవ్యాప్తంగా క్రీడా ప్రతిభను వెలికితీసి పెంపొందించేందుకు 'ఖేలో ఇండియా' అద్భుతమైన వేదికగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువ క్రీడాకారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు ఇది అవకాశాలు, సహకారాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ఖేలో ఇండియా సంవాద్'లో

-మిగతా 2 లో

### అరెస్టులు.. జైళ్లు నాకు

# కొత్త కాదు

### నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరు

- రాహుల్జీ మీరొచ్చి జీవోను రద్దు చేయించండి
- లేదంటే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- 22ఏ నిషేధిత భూముల జాబితాను ఉపసంహరించాలి
- అసెంబ్లీ సమావేశాల్లో నిలదీస్తాం
- బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీష్ రావు
- హనుమకొండలో హరీష్ అరెస్టు, కోకాపేటలో గృహనిర్బంధం




పాలిటెక్నిక్ ప్రైవేటీకరణ జీవో 97ను రద్దుచేయాలి

హైదరాబాద్,

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది.. ప్రతిపక్ష పార్టీల నేతల గొంతు నొక్కాలని చూస్తున్నారు.. సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయిస్తున్నారు.. పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగేలా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసేందుకు తీసుకొచ్చిన జీవో 97ను రద్దుచేయాల్సిందేనని బీఆర్ఎస్ శాసన సభా ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్రావు డిమాండ్ చేశారు. గురువారం వరంగల్లోని పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనకు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న హరీశ్రావును హనుమకొండ కలెక్టరేట్ వద్ద పోలీసులు

-మిగతా 2 లో



## నేపాల్‌లో వరద బీభత్సం

- 175కు చేరిన మృతుల సంఖ్య
- వందలాది మంది గల్లంతు
- 300 మందికిపైగా భారతీయుల ఆచూకీ కోసం గాలింపు
- కైలాస్ మానససరోవర్ యాత్రికుల్లో తీవ్ర ఆందోళన
- సహాయక చర్యల్లో నేపాల్, చైనా బలగాలు

### పెరుగుతున్న మరణాల సంఖ్య

02

నేపాల్-టిబెట్ సరిహద్దులో సంభవించిన భారీ వరదలు, కొండచరియల విరిగిపడటంతో హిమాలయ ప్రాంతం శోకసంద్రంగా మారింది. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 175 మంది మృతి చెందగా, 826 మందికిపైగా గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన వారిలో 300 మందికిపైగా భారతీయులు, కైలాస్ మానససరోవర్ యాత్రికులు ఉండటంతో ఆందోళన మరింత పెరిగింది. రహదారులు, వంతెనలు ధ్వంసమవడం, సమాచార వ్యవస్థలు స్తంభించిపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడగా.. నేపాల్, చైనా బలగాలు హెలికాప్టర్లు, డ్రోన్లతో ముమ్మర గాలింపు కొనసాగిస్తున్నాయి.



## మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ స్థానాలు ఇంతే ఉండాలి..

- డీలిమిటేషన్‌పై ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాల్లో ఎలాంటి మార్పులు చేయొద్దని విజ్ఞప్తి
- అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచన
- 2029 ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్
- జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

02

### మీరాలం చెరువుకు

# మహర్దశ

### పర్యాటక కేంద్రంగా మీరాలం ట్యాంక్ అభివృద్ధి

- మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అత్యుత్తమ డిజైన్లతో పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- సస్పెన్షన్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి
- చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన
- వాటర్ స్పోర్ట్స్, ఐలాండ్‌ల అభివృద్ధితో అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన మీరాలం ట్యాంక్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. శుక్రవారం మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాలను సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా మీరాలం ట్యాంక్‌ను దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పర్యటన సందర్భంగా అభివృద్ధి పనులకు

-మిగతా 2 లో









## ఏఐసీసీకి క్రమశిక్షణ కమిటీ నివేదిక

- కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు అధిష్టానం పరిశీలనలో
- క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపినట్లు వెల్లడి
- అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా స్వాగతిస్తామని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య
- కాంగ్రెస్‌లో ఎవరిపైనా కక్షలు, కోపాలు ఉండవని స్పష్టీకరణ
- తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ ఉండదని టీపీసీసీ చీఫ్ తేల్చిచెప్పారు

హైదరాబాద్,

మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్ ను తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, కొండా సురేఖ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని..

-మిగతా 2 లో



## ఆయన బతికే ఉన్నా తీవ్ర గాయాలతో ఉన్నారు

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆరోగ్యంపై ట్రంప్ వ్యాఖ్యలు
- శరీరం ఎడమ భాగానికి తీవ్ర గాయాలయ్యాయని వెల్లడి
- ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుందన్న అమెరికా అధ్యక్షుడు
- రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామన్న ప్రకటన
- ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని అడ్డుకోవడమే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ

02

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# అవి దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి

**-డ్రోన్లు, క్షిపణుల యుగంలోనూ యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యం తగ్గలేదు**
**-సరిహద్దుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు ఉక్కు గోడల్లా నిలుస్తాయి**
**-శత్రువులకు సింహస్వప్నం.. సైనికులకు ధైర్యాన్నిచ్చే యుద్ధ ట్యాంకులు**
**-జబల్‌పూర్‌లో రూ.472 కోట్లతో ట్యాంకుల మరమ్మతుల కేంద్రానికి శంకుస్థాపన**
**-ఏటా 80 ట్యాంకులకు మరమ్మతులు చేసే సామర్థ్యంతో కొత్త కేంద్రం**



న్యూఢిల్లీ
యుద్ధ ట్యాంకులు దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. డ్రోన్లు, క్షిపణుల పాత్ర పెరుగుతున్నప్పటికీ భూతల దాడుల్లో యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. అవి శత్రువులకు సింహస్వప్నంలా మారడమే కాకుండా యుద్ధరంగంలో సైనికుల మనోధైర్యాన్ని పెంచుతాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్‌లో టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతుల కోసం రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన సైన్యాలను కలిగిన దేశాల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. డ్రోన్లు, క్షిపణులు, ఇతర అధునాతన సాంకేతికతలతో యుద్ధం తీరు వేగంగా మారుతున్నప్పటికీ ట్యాంకుల అవసరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. రణరంగంలో ఒకే వ్యవస్థపై ఆధారపడకుండా సమష్టి యుద్ధ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అవసరమని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. డ్రోన్లు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలతో పాటు ఆధునిక ట్యాంకులు కూడా కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ముఖ్యంగా భూతల దాడుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయని, దేశ సరిహద్దుల్లో అవి ఉక్కు గోడలా నిలుస్తాయని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న కేంద్రంలో ప్రతి ఏడాది 80 ట్యాంకులకు మరమ్మతులు నిర్వహించే సామర్థ్యం ఉంటుందని వెల్లడించారు.

# ఏఐసీసీకి క్రమశిక్షణ కమిటీ నివేదిక

మొదటి తరువాయి

కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని మహేష్ స్పష్టం చేశారు. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావలసిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏరకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు

# మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ స్థానాలు ఇంతే ఉండాలి..

**-డీలిమిటేషన్‌పై ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ**
**-ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాల్లో ఎలాంటి మార్పులు చేయొద్దని విజ్ఞప్తి**
**-అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచన**
**-2029 ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్**
**-జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి**



న్యూఢిల్లీ :
: నియోజకవర్గాల పునర్విభజన పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావంచూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు.దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు.

# నేపాల్‌లో వరద బీభత్సం

**-పెరుగుతున్న మరణాల సంఖ్య**
**-175కు చేరిన మృతుల సంఖ్య**
**-వందలాది మంది గల్లంతు**
**-300 మందికిపైగా భారతీయుల ఆచూకీ కోసం గాలింపు**
**-కైలాస్ మానససరోవర్ యాత్రికుల్లో తీవ్ర ఆందోళన**
**-సహాయక చర్యల్లో నేపాల్, చైనా బలగాలు**



**న్యూ ఢిల్లీ,**
నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు భారీ విధ్వంసాన్ని సృష్టించాయి. హిమాలయ ప్రాంతంలో హిమసరిపాతం కూలిపోవడం, దాని ప్రభావంతో నదుల్లో ఒక్కసారిగా భారీగా నీరు, మట్టి, రాళ్లు ప్రవహించడంతో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ఈ విపత్తులో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా నివేదికల ప్రకారం నేపాల్‌లోనే మృతుల సంఖ్య 175కు చేరింది. వందలాది మంది ఆచూకీ తెలియకపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు 826 మంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు ప్రకటించారు.

ఒక్కసారిగా విరుచుకుపడిన వరద

భోటేకోషి నది పరివాహక ప్రాంతంలో భారీగా వరద నీరు ప్రవహించడంతో గ్రామాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నీటి ప్రవాహంతో పాటు భారీగా మట్టి, బండరాళ్లు కొట్టుకు రావడంతో అనేక ప్రాంతాల్లో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దాదాపు 40 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

వందలాది మంది గల్లంతు

వరదల అనంతరం నేపాల్, టిబెట్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వివిధ నివేదికల ప్రకారం వందల నుంచి 1,500 మందికి చేరువలో ఆచూకీ తెలియని వారి సంఖ్య ఉన్నట్లు సమాచారం. వీరిలో పెద్ద సంఖ్యలో విదేశీ పర్యాటకులు, కైలాస్ మానససరోవర్ యాత్రికులు ఉన్నారు.

భారతీయుల కోసం తీవ్ర గాలింపు

గల్లంతైన వారిలో భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. నేపాల్ అధికారులు, పర్యాటక శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం 300 మందికి పైగా భారతీయ యాత్రికులు, పర్యాటకుల ఆచూకీపై ఆందోళన నెలకొంది. వీరిలో కైలాస్ మానససరోవర్ యాత్రకు వెళ్లిన పలువురు ఉన్నారు.

కైలాస్ యాత్రికుల్లో ఆందోళన

టిబెట్‌లోని కైలాస్ మానససరోవర్ యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న పలువురు యాత్రికులు వరద ప్రభావిత ప్రాంతంలో చిక్కుకున్నట్లు సమాచారం. రహదారులు తెగిపోవడం, కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో కుటుంబ సభ్యులకు వారితో సంబంధాలు తెగిపోయాయి. దీంతో భారతదేశంలోని యాత్రికుల కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

# మీరాలం చెరువుకు మహర్దశ

మొదటి తరువాయి


సంబంధించిన ఫోటో ప్రదర్శనను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతిపాదిత ప్రణాళికలు, నిర్మాణాల డిజైన్లు, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై అధికారులు సమగ్రంగా వివరణ ఇచ్చారు. అన్ని అంశాలను నిశితంగా పరిశీలించిన ముఖ్యమంత్రి, ప్రాజెక్టు అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యుత్తమ డిజైన్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం మీరాలం ట్యాంక్ చుట్టూ జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి ఓపెన్-టాప్ జీపులో ప్రయాణిస్తూ ప్రత్యక్షంగా పరిశీలించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని దగ్గర నుంచి గమనిస్తూ అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు అమలులో ఎక్కడా ఆలస్యం జరగకుండా నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు మెరుగైన అనుభూతిని అందించేలా ప్రతి నిర్మాణం ఉండాలని సూచించారు. మీరాలం చెరువుపై నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జి పనులను కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. భారీ క్రేన్ సాయంతో పైభాగానికి చేరుకుని నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ బ్రిడ్జి భవిష్యత్‌లో మీరాలం ట్యాంక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని, సందర్శకులను ఆకట్టుకునేలా నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. చెరువు పర్యావరణ పరిరక్షణ అంశంపైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి



సారించారు. మీరాలం ట్యాంక్‌లోకి మురుగు నీరు చేరకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెరువు నీటి నాణ్యతను కాపాడటం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అదే సమయంలో చెరువులో నిల్వ ఉండే అదనపు వరద నీరు సులభంగా మూసీ నదిలోకి వెళ్లే విధంగా ఉన్న నాలాలను విస్తరించాలని సూచించారు. వరదల సమయంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పర్యాటక అభివృద్ధి పరంగా మీరాలం ట్యాంక్‌లో వాటర్ స్పోర్ట్స్ కార్యకలాపాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. బోటింగ్, అడ్వెంచర్ వాటర్ గేమ్స్, వినోద కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెరువు మధ్యలో ఉన్న ఐలాండ్లను ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేలా తీర్చిదిద్దాలని చెప్పారు. ల్యాండ్‌స్కేపింగ్, లైటింగ్, పచ్చదనం, వినోద సదుపాయాలతో ఐలాండ్లను ప్రత్యేక ఆకర్షణగా మలచాలని సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉండటం మీరాలం ట్యాంక్‌కు ఉన్న ప్రధాన ప్రత్యేకత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, విశ్రాంతి కేంద్రాలు, వీక్షణ స్థలాలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్ వసతులు, వినోద సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మీరాలం ట్యాంక్ అభివృద్ధి ద్వారా పాతబస్తీ ప్రాంతంలో పర్యాటక రంగానికి కొత్త ఊపు వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు నగరంలోని మరో ప్రధాన పర్యాటక కేంద్రంగా మీరాలం ట్యాంక్ గుర్తింపు పొందే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటన సందర్భంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు, మున్సిపల్ శాఖ ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

# నేపాల్‌కు మరో వరద ముప్పు..!

**-72 గంటల్లో బ్యారియర్ సరస్సు ఉప్పొంగే ప్రమాదమని చైనా హెచ్చరిక**
**-ఇప్పటికే వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు కొత్త ఆందోళన**
**-మరో 3 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు చేరే అవకాశం**
**-సరస్సు నీటిమట్టంపై నిరంతర పర్యవేక్షణలో అధికారులు**
**-నేపాల్ వరద మృతుల సంఖ్య 359కు చేరిక.. కొనసాగుతున్న సహాయక చర్యలు**




న్యూఢిల్లీ :
ఇప్పటికే ఆకస్మిక వరదలతో భారీగా దెబ్బతిన్న నేపాల్‌కు ఇప్పుడు మరో ముప్పు పొంచి ఉంది. మరో 72 గంటల్లోగా (3 రోజుల్లో) బ్యారియర్ సరస్సు పొంగి పొర్లి, వరద ముంచెత్తే అవకాశం ఉందని నేపాల్‌ను చైనా హెచ్చరించింది. ఈ సరస్సు నేపాల్ సరిహద్దులో చోచెన్ ఖోలా-పురెపు టాంగ్పో నదుల మధ్య ఉంటుంది. రెండు నదుల మధ్య ఉన్న బ్యారియర్ సరస్సు ఉప్పొంగే అవకాశం ఉందని చైనా హెచ్చరించిందిఈ మేరకు చైనా జల వనరుల మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటన చేసింది. దీని ప్రకారం.. ఈ సరస్సు గురువారం ఉదయానికి 2 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పటికే ఇది అత్యధిక స్థాయిలో పొంగి, ప్రవహిస్తోంది. మరో మూడు రోజుల్లో ఇంకో 3 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు ఈ సరస్సులోకి చేరే ఛాన్స్ ఉంది. దీంతో ఈ సరస్సు కూడా ఉప్పొంగి, స్థానిక ప్రాంతాలను ముంచెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సరస్సులో నీటి స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, వరద ముప్పును అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే, సహాయక చర్యలపై కూడా అప్రమత్తంగా ఉన్నామన్నారు. బుధవారం నేపాల్‌లో ఆకస్మిక వరదలకు టిబెట్‌లోని ఒక మంచు ఫలకం పడిపోవడమే అనే ప్రచారం జరుగుతోంది. చైనా వాదన ప్రకారం దీని కారణంగా నేపాల్‌తోపాటు టిబెట్‌లోనూ పలువురు మరణించారు. టిబెట్‌లో ముగ్గురు మరణించగా, 558 మంది గల్లంతయ్యారు. నేపాల్ వైపు గల్లంతైన వారిలో 100 మంది వరకు తమ దేశ పౌరులు కూడా ఉన్నట్లు చైనా తెలిపింది. నేపాల్ వరద మృతుల సంఖ్య 359కి చేరింది. గల్లంతైన వారి కోసం ప్రస్తుతం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# అరెస్టులు.. జైళ్లు నాకుకొత్త కాదు

మొదటి తరువాయి

అరెస్టు చేశారు. అంతకు ముందు గురువారం ఉదయం ఆయనను హైదరాబాద్లోని కోకాపేట నివాసంలో గృహనిర్బంధం చేశారు. ఈ రెండు సందర్భాల్లోనూ పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతు తెలిపిన ఆయన ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. గృహ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, గృహనిర్బంధాలు, జైళ్లు, అరెస్టులు తనకు కొత్త కాదని చెప్పారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు బీమా వేయించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థి గొంతు పిసికిన సీఐపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే, వారి గొంతు నొక్కి అరెస్టులు చేస్తున్నారని హరీశ్రావు రేవంత్ పాలనపై ధ్వజమెత్తారు. విద్యార్థులతో మాట్లాడేందుకు వెళు న్నక్రమంలో హనుమకొండ కలెక్టరేట్ వద్ద రిటైర్డ్ ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న తనను పోలీసులు అరెస్టు చేసి, బలవంతంగా పోలీస్ స్టేషన్కు తరలించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని, ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ 73శాతం ఫిట్మెంట్తోపాటు అదనంగా ఒక ఇంక్రిమెంట్ ఇస్తే రేవంత్రెడ్డి ప్రభుత్వం వారి సమస్యలను కూడా పట్టించుకోవడం లేదంటూ విమర్శించారు.

రాజగురువు చంద్రబాబును చూసైనా నేర్చుకోండి

మీరాజగురువు చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్లో పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసిన తర్వాత విద్యార్థులకు న్యాయం జరగకపోవడంతో ఎందుకు స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేశామని మదన పడుతున్నారు. ఆయనను చూసైనా.. నేర్చుకోమంటూ రేవంత్రెడ్డికి హితవు పలికారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడంపై ప్రైవేట్ పరమవుతుందని, 15వేల రూపాయలతో పూర్తి చేసే పాలిటెక్నిక్ విద్య విద్యార్థులకు భారంగా మారుతుందని, అందుకే ఢిల్లీలో కూడా స్కిల్ యూనివర్సిటీలో విలీనం జీవోను రద్దు చేశారని గుర్తు చేశారు. రేవంత్రెడ్డి ఇంజనీరింగ్ విద్య వేస్ట్ అని చెబుతుండటంతో, ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా సీఎం రేవంత్రెడ్డి వేస్ట్ అంటూ బహిరంగంగానే విమర్శిస్తున్నారన్నారు. వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రధాన గేటుకు పోలీసులు తాళం వేసి మధ్యాహ్నం ఒంటి గంటవరకు కూడా విద్యార్థులు భోజనాలకు వెళ్లకుండా అడ్డుకున్నారని హరీశ్రావు మండిపడ్డారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే జీవో 97ను రద్దు చేయకపోతే సెప్టెంబర్ 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీశ్రావు హెచ్చరించారు.

హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత... హరీష్ అరెస్ట్

పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు గురువారం హరీశ్రావు వస్తున్నారనే ముందస్తుగానే ప్రకటించడంతో పెద్దఎత్తున పోలీస్ బలగాలను మోహరించారు. వరంగల్ వైపు బయలుదేరిన హరీశ్రావును పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటూ రాగా, హనుమకొండలో ఓ వివాహ వేడుకకు హాజరవుతున్నానని చెప్పడంతో ముందుకు పోయేందుకు అనుమతించారు.

# ఆయన బతికే ఉన్నా తీవ్ర గాయాలతో ఉన్నారు

**-ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆరోగ్యంపై ట్రంప్ వ్యాఖ్యలు**
**-శరీరం ఎడమ భాగానికి తీవ్ర గాయాలయ్యాయని వెల్లడి**
**-ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుందన్న అమెరికా అధ్యక్షుడు**
**-రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామన్న ప్రకటన**
**-ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని అడ్డుకోవడమే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ**



: ఇరాన్ తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఒక కన్జర్వేటివ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు. ఆయన బతికే ఉన్నప్పటికీ చాలా తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శరీరం ఎడమవైపు భాగం, చేయి, కాలు మొత్తం దెబ్బతిన్నాయి” అని ట్రంప్ తెలిపారు. అయితే తన వ్యాఖ్యలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూపలేదు. ఇరాన్ అధికారులు ఇప్పటికీ నిర్ణయాల కోసం ఖమేనీని సంప్రదిస్తున్నారని, ఇది ఆయన బతికే ఉన్నారనడానికి నిదర్శనమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైనిక చర్యల్లో భాగంగా రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని ట్రంప్ ప్రకటించారు. “మా నేవీ, సైన్యం అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఈ యుద్ధంలో త్వరలోనే మేం పెద్ద విజయం సాధించబోతున్నాం” అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఇరాన్ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నిరసనలు చేయడం లేదని అడుగగా.. అక్కడ నిరసనకారులపై కాల్పులు జరపడానికి సైన్యం, స్నిఫర్లు సిద్ధంగా ఉన్నారని, అందుకే వారు బయటకు రావడం లేదని బదులిచ్చారు. ఇరాన్ నావికాదళం, వాయుసేన పూర్తిగా నాశనమయ్యాయని, ఆ దేశం చాలా బలహీనపడిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌ను అణ్వాయుధం దక్కించుకోకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టంచేశారు. 2015 నాటి అణు ఒప్పందం నుంచి వైదొలగాలన్న తన నిర్ణయాన్ని కూడా ట్రంప్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు.

# క్రీడలే వికసిత్ భారత్‌కు బలం

మొదటి తరువాయి

ప్రధాని పాల్గొన్నారు. ఆగస్టు 29న జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతకు, దేశవ్యాప్తంగా ఉన్న క్రీడా సమాజానికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత ముద్దుబిడ్డ, దిగ్గజ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్మరించుకోవాలని అన్నారు. వందేళ్ల క్రితం భారత సైన్య హాకీ జట్టు న్యూజిలాండ్ పర్యటనను గుర్తుచేసుకున్న మోదీ.. భారత్-న్యూజిలాండ్ క్రీడా సంబంధాలకు ధ్యాన్‌చంద్ బలమైన పునాది వేశారని చెప్పారు.

పతకాలకే పరిమితం కాదు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి తాను వెల్లడించిన క్రీడా దృక్పథాన్ని ప్రస్తావించిన ప్రధాని.. క్రీడలంటే కేవలం పతకాలు సాధించడం కాదన్నారు. దేశ క్రీడాశక్తిని, యువశక్తిని సమన్వయం చేసి ‘వికసిత్ భారత్’ నిర్మాణానికి బాటలు వేయడమే క్రీడల అసలు లక్ష్యమని చెప్పారు. “ఆడేవాళ్లు ఎదుగుతారు” అని తాను ఎప్పుడూ చెబుతుంటానన్నారు. ఒక క్రీడాకారుడి విజయం అతడి వ్యక్తిత్వాన్నే కాకుండా కుటుంబం, పాఠశాల, జిల్లా, రాష్ట్రానికి గర్వకారణంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు ప్రపంచ క్రీడా పటంపై తనదైన ముద్ర వేసే సామర్థ్యం ఉందని, ఈ అపార అవకాశాలను గుర్తించి ‘సంవాద్’ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు

# బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క కుట్ర

మొదటి తరువాయి

వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారదని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

**బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్ర**

చేరదీసి రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు సిద్ధమయ్యాడని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కపెడుతూ బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నాడన్నారు. తాను ఏదీ ఆధారాలు లేకుండా మాట్లాడనని...ఇటీవలే మెదక్ జిల్లా ఎమ్మెల్యేలలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించాడని కవిత చెప్పారు. ఆ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ గొప్ప వ్యక్తి అని కానీ కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని ఆ మీటింగ్ లో హరీష్ రావు కామెంట్లు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు అటు గుంపు మేస్త్రీతో ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడన్నారు. బీజేపీ తో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. రాజ్ పుష్ప స్కైవాక్ ఓపెన్ విల్లాస్ లో బీజేపీ ముఖ్యనేతతో హరీష్ రావు తరచూ సమావేశం అవుతున్నారన్నారు. పాలల్లో పసుపు, మిరియాలు వేసుకోని తాగే ఆ నేత గురించి గూగుల్ చేస్తే తెలిసిపోతుందన్నారు. ఆయనతో మీటింగ్ ఉన్న రోజు హరీష్ రావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు తాను బీఆర్ఎస్ లో లేనని ఆ పార్టీ ఎటు పోయిన సరే తనకు సంబంధం లేదని కవిత అన్నారు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్న గుంటనక్క గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

## గాదేపాడు గ్రామంలో SIRపై గ్రామ సభ

**సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహణ**



**సింగరేణి ప్రతినిధి, ఆగస్టు 27 (వార్త సంధ్య )**
గాదేపాడు గ్రామంలో SIR (Special Intensive Revision) కార్యక్రమంపై గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దీూా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ు×= కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. దీూాల ద్వారా నోటీసులు అందుకున్న వారు తమ కుల ధృవీకరణ పత్రాలను, అవసరాన్ని బట్టి తల్లి లేదా తండ్రి కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం దీూా శ్రీనివాసరావు ఓటరు జాబితాలోని పేర్లను చదివి వినిపిస్తూ, గ్రామ సభలో పాల్గొన్న వారికి వివరాలను తెలియజేశారు

## నిజాంపేట మున్సిపల్ అధికారులపై కాంట్రాక్టర్ ఆరోపణలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 27.**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ నిజాంపేట మున్సిపాలిటీ కూకట్పల్లి పరిధిలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించినందుకు సొంత లబ్ధిదారుల కోసం ప్రభుత్వ ఖజానం గండి కొట్టిన అధికారులను నిలదీసినందుకు ఒక బీసీ కాంట్రాక్టర్ అయినా వ వాళ్లకు వాళ్లకు వల్లపు చంద్రశేఖర్ అధికారుల కుట్రపూరితంగా టార్గెట్ చేస్తున్నారని, దిల్ రాజ్ అనే అధికారి స్వంత రక్తసంబంధికుల పేర్లతో నిజాంపేట మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ప్రభుత్వ నిధులను పక్కదోవ పట్టించడమే కాకుండా కాంట్రాక్టు చంద్రశేఖర్ రావలసిన బిల్లును శుభం నిలిపివేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు కమిషనర్ కృష్ణారావు సాబీర్ అలీ మరి అకౌంటెంట్ అధికారులు కూడా ఈ అక్రమాల్లో భాగస్వాములు ఉన్నారని ఆయన ఆరోపించారు కుటుంబ సభ్యులను ఉద్దేశపూర్వకంగా తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు దిల్ రాజ్ శ్రీకాంత్ అధికారులకు చంద్రశేఖర్ పై వ్యక్తిగతంగా వృత్తిపరంగా మానసికంగా తీవ్రంగా కష్టాలు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొని కాంట్రాక్టర్ వల్లపు చంద్రశేఖర్ ఎదుర్కొంటున్న ఆయన కుటుంబ సభ్యులపై ముఖ్యమంత్రికి వివరిస్తున్నామని ఆయన వివరాలు వెల్లడించారు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు

## 22-ఏ నిషేధిత జాబితా నుంచి హైదర్‌నగర్ భూములను తొలగించాలి

**-జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ డిమాండ్**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం, హైదరాబాద్ గ్రామంలోని సర్వే నంబర్లు 145 (90 ఎకరాలు) మరియు 163 (14.26 ఎకరాలు) భూములను భూభారతి పోర్టల్‌లోని నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించవలసిందిగా కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టేడ్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఈ సర్వే నంబర్ల భూములు భూభారతి పోర్టల్‌లోని నిషేధిత జాబితాలో ఉండటం వల్ల అక్కడ రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్లు మరియు ఇతర లావాదేవీలు నిలిచిపోయాయని ఈ భూములకు సంబంధించి వివాదం చాలా కాలం కిందటే పూర్తయిందని, న్యాయపరంగా ప్రైవేట్ వ్యక్తులకు హక్కులు పూర్తిగా ఖాయమయ్యాయని పేర్కొన్నారు.ప్రభుత్వం కూడా గతంలో ఈ భూములపె ప్రైవేట్ వ్యక్తుల హక్కులను అంగీకరించిందని,ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను మ్యూటేషన్ చేయాలని సూచిస్తూ 2004 (Memo No.28908/JAI/2004-1), 2006 మరియు 2008 లలో మెమోలు చేయబడ్డాయని, 2005 లో మ్యూటేషన్ ఆర్డర్ (B/7869/2001) కూడా ఇచ్చారని,ఈ భూములకు 2006-2009 మధ్య ULC క్రమబద్ధీకరణ జరిగిందని, ఎఖణూా నుండి లేఅవుట్ అనుమతులు (1987, 1989 లలో) మరియు GHMC నుండి LRS/బిల్డింగ్ పర్మిషన్లు పొంది 2004 నుండి ఇటీవలి వరకు ఈ భూముల కొనుగోలు, అమ్మకాలు ఎటువంటి ఆటంకం లేకుండా జరిగాయని, వివాదం లేని ఈ భూములను ఇటీవల మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల నిజమైన కొనుగోలుదారులు/యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వాటిని నిషిద్ధ జాబితా నుండి తొలగించాలని విన్నవించారు. లేని పక్షంలో ఈ నిషేధ చట్టం పై ప్రజల పక్షాన జనసేన పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు.

# టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)ఆగస్టు 27**
సుమారు 10000 మంది ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘన విజయం
టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా, టీజీఈజేఏసీ హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ వూటు యశ్వంత్ నాయకత్వం వహించారు. అలాగే హైదరాబాద్ సిటీ కన్వీనర్ శ్రీ గండూరి వెంకటేష్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ కృష్ణ యాదవ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రామారావు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ సిటీ, హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమం ఘనవిజయం సాధించింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మారం జగదీశ్వర్, చైర్మన్ హాజరయ్యారు. అలాగే ఎలూరి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ డా. ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్), టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ బి. శ్యామ్, టీజీఓ జనరల్ సెక్రటరీ పాల్గొని ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై ప్రసంగించారు.
ఈ కార్యక్రమానికి టీజీఈజేఏసీ
ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ధర్నా ప్రధాన డిమాండ్లు:**
పీఆర్సీని వెంటనే అమలు చేయాలి
ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలనిలిలి డిమాండ్ చేశారు.
. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి
ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఆరు డియర్‌నెస్




అలవెన్స్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు సామాజిక మరియు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.
పెండింగ్‌లో ఉన్న రూ.10,000 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి
ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.10,000 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి, బకాయిలను సంబంధిత వారికి చెల్లించాలని టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.
హెల్త్ కార్డు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి
ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగదు రహిత వైద్య సేవలు అందే విధంగా హెల్త్ కార్డు పథకాన్ని పూర్తిస్థాయిలో, సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5 శాతం కోటాను అమలు చేయాలి
హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ కార్యాలయాలలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు తెలంగాణ సచివాలయంలో అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్ ద్వారా 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కె. వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, శ్రీమతి ఉమాదేవి, చంద్రశేఖర్, నాగిరెడ్డి, అమరేందర్, శ్రీమతి వరలక్ష్మి, మహేష్ గౌడ్, పి.ఎల్. నరసింహస్వామి, బి. అవినాష్, శ్రీమతి లక్ష్మి తదితర నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.
సుమారు 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా విజయవంతం చేశారు. ధర్నాకు హాజరైన ఉద్యోగులందరికీ టీజీఈజేఏసీ నాయకత్వం హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలియజేసింది.
ఉద్యోగుల ఐక్యతే మన బలం -- హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది!

ప్రధాన నినాదాలు
పీఆర్సీ -- వెంటనే అమలు చేయాలి!
పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు -- వెంటనే విడుదల చేయాలి!
సీపీఎస్ రద్దు చేయాలి -- పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!
రూ.10,000 కోట్ల పెండింగ్ బిల్లులు -- వెంటనే విడుదల చేయాలి!
హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలి!
హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేయాలి!

# కూకట్పల్లి నియోజకవర్గంలో భారీ కాంగ్రెస్ పార్టీ చేరికలు

**కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ**

**వార్తా సంధ్య కూకట్‌పల్లి:**
కూకట్‌పల్లి నియోజకవర్గం, ఆగస్టు 27, 2026: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్ సారథ్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన



నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని బండి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, చీూఖ× నాయకులు, మైనారిటీ నాయకులు, ూజ సెల్ నాయకులు, దీజ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా,కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పొనుగోడులో ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**మునుగోడు (వార్త సంధ్య)ఆగస్టు 27**
నల్గొండ జిల్లా కనగల్ మండలం పొనుగోడు గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఆద్య హెల్త్ కేర్ గ్రీన్ ల్యాండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో, గ్రామ సర్పంచ్ పులకరం అండాలు వెంకటేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గ్రామ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను ఉచితంగా అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ జనరల్ మెడిసిన్ ఫిజీషియన్ డాక్టర్ వలిశెట్టి రాహుల్, డాక్టర్ శివకాంత్ రెడ్డి, వెంకటేష్, విక్రమ్, అనూషలతో పాటు ల్యాబ్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పులకరం అండాలు వెంకటేశం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆద్య హెల్త్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ల్యాబ్ సిబ్బంది రోగులకు అవసరమైన రక్త పరీక్షలు, ఇతర ప్రాథమిక పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలు మరియు ఉచిత మందులను పొందారు.

## పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం సమావేశం

**వ్యవసాయకార్మికసంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జల్లెల్ల పెంటయ్య**



**రామన్నపేట (వార్త సంధ్య)ఆగస్టు 27**
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి వ్యవసాయ కూలీలు సామాన్య ప్రజలపై భారంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య ఆందోళన వ్యక్తం చేశారు, చక్కెర ధరలు సగటు 65 పైగా వంట నూనె, పప్పులు, బియ్యం, పిండి, చక్కెర, కూరగాయలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాల స్థితిగతులు పూర్తిగా దెబ్బతింటోందని అన్నారు,ప్రజలపై భారాన్ని మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వ నిల్వలను ఉపయోగించాలని, మార్కెట్‌లో కృత్రిమ కొరతను అరికట్టాలని, పేదలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు, అలాగే వంటగ్యాస్ ధరలను అందుబాటులోకి తీసుకురావాలని, పెట్రోల్ ,డీజిల్ ధరల భారాన్ని తగ్గించాలని,సరసమైన ధరలకు సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని పెరిగిన ధరలు వెంటనే ఉపసవారించుకోవాలని లేని పక్షంలో వ్యవసాయ కూలీలను ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు, కార్యదర్శులు కందులహనుమంతు,మేడి,ముకుంద అవనగంటి నగేష్,ఉంద్రాతి నరసింహ,నాగటి లక్ష్మణ్. శానకొండ వెంకటేశ్వర్లు,ఎడ్ల ధనమ్మ,పిట్టల పద్మ,చెన్ని స్వామి,అనంతరం సుభాష్ సెంటర్లో పెరిగిన ధరలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నరసింహచారి,గొర నాగిటి ఉపేందర్, తాళ్ల పెల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, కొమ్ము నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మంచుకొండల్లో మహా విలయం



నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. భోటే కోషి, త్రిశూలి నదుల వెంట ఉన్న గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ప్రకృతి విలయానికి ఇది సజీవ సాక్ష్యంగా నిలిచింది. గతంలో భారత్‌లో జరిగిన హిమానీ నదాలు ఉప్పొంగి న దానికి మించి అన్నట్లుగా ఈ విలయం ఉంది. ఊళ్లకు ఊళ్లే ధ్వంసం అయ్యాయి. కొండ ప్రాంతాలను కబళించి..కట్టడాలతో ప్రకృతిని దెబ్బతీసారు. దీంతో విలయం తీవ్రంగా ఉంది. ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోవడంతో ప్రజలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయారు. పర్యాటకులు కూడా కొట్టుకు పోయారు. ఎంతమంది ఎక్కడెక్కడ పోయారో లెక్కకట్టడం ఇప్పట్లో అయ్యే పనికాదు. ఇది మనకు హెచ్చరికలాంటిది. ప్రకృతి విలయాలకు పరిష్కారం కనుగొనడం లేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా తీసిన ఏరియల్ వీడియోల్లో వరద విధ్వంసం భయానకంగా కనిపిస్తోంది. ఇళ్లు, మార్కెట్లతో కళకళలాడిన ప్రాంతాలు వరద తర్వాత బురద, శిథిలాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల గ్రామాలు ఉన్న ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వరద ఉధృతికి అనేక ప్రాంతాల్లో ఇళ్ల కింది అంతస్తులు పూర్తిగా బురదలో కూరుకు పోయాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది. హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్ ఫిషర్ మాట్లాడుతూ.. మొత్తం గ్రామాలు, మార్కెట్ ప్రాంతాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో టిబెట్, నేపాల్ (సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చిందని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది.ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంత య్యారు. హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్‌తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగీ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరదల విషయం తెలిసిందే. అంత సమయం ఉన్నా కూడా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగీ నుంచి భారీగా వరదల నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది స్థానికుల నుంచి చివరకు విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగి పడటంతో.. భోటేకోషీ, త్రిశూలి నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలుసుకున్నా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

# సరిహద్దు స్థిరత్వమే తక్షణ ప్రాధాన్యత



సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సు భారత్, చైనా దేశాలకు అత్యంత కీలకం కానున్నది. ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే ఆయన భారత్ పర్యటన అధికారికంగా ఇంకా ఖరారు కాలేదు. ప్రస్తుతం భారత్ చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొంతవరకు మెరుగుపడుతున్న తరుణంలో ఈ సదస్సు జరగడం ప్రత్యేక విశేషంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో భారత్ చైనా ప్రతినిధుల మధ్య బీజింగ్‌లో మంగళవారం (25.8.26) 25వ రౌండ్ సరిహద్దు చర్చలు జరిగాయి. భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చర్చల్లో పాల్గొన్నారు. సరిహద్దు స్థిరత్వమే తక్షణ ప్రాధాన్యతగా ఈ చర్చలు సాగాయి. వివాదాస్పద సరిహద్దులోని కొన్ని ప్రాంతాలను విభజించి, సరిహద్దు రేఖను ఖరారు చేసే అంశంపై చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లడం, సరిహద్దు నిర్వహణ, నియంత్రణను బలోపేతం చేయడం, సంబంధిత వ్యవస్థలను మెరుగుపర్చడం తదితర అంశాలు చర్చల్లో చోటు చేసుకున్నాయి. అయితే వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి)లో ఏయే ప్రాంతాలను భవిష్యత్తులో సరిహద్దు విభజన కోసం పరిశీలిస్తున్నారనే విషయాన్ని భారత్, చైనా దేశాలు వెల్లడించలేదు. గత ఏడాది జరిగిన ప్రత్యేక ప్రతినిధుల చర్చల్లో, వాస్తవాధీన నియంత్రణ రేఖ వెంబడి ఉన్న కొన్ని ప్రాంతా ల్లో సరిహద్దు సమస్యకు తుది పరిష్కారం వెంటనే సాధించడం కంటే గతంలో అంగీకరించిన ప్రతిపాదనలను ఆచరణలోకి తీసుకు రావడంపై దృష్టిపెట్టాలని చర్చించారు. నియంత్రణ రేఖ వద్ద అపార్థాలు, తప్పుడు అంచనాలు, సైనిక సంఘర్షణలకు అవకాశం ఇవ్వకూడదని ప్రస్తావించారు. సరిహద్దు విభజనకు సంబంధించిన ప్రారంభ దశ పరిష్కారాలను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన నిపుణుల బృందాన్ని క్రియాశీలం చేయాలని నిర్ణయించారు. 2024 అక్టోబర్‌లో భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా సాధారణీకరణ స్థితికి దారి చూపాయన్న అభిప్రాయం కనిపిస్తోంది. అయితే రెండు దేశాల మధ్య నెలకొన్న మౌలిక విభేదాలు మాత్రం తొలగిపోలేదు. బ్రిక్స్ సదస్సు వేదిక ద్వారా సమన్వయం సాధించి సరిహద్దును ప్రశాంతంగా ఉంచడానికి ప్రయత్నించాలని యోచిస్తున్నారు. 2020 తరువాత చైనాతో దెబ్బతిన్న వాణిజ్యం, పెట్టుబడులు, వీసాలు, ప్రజల మధ్య సంబంధాలను క్రమంగా సాధారణ స్థితికి తీసుకురావాలని భారత్ కోరుకుంటోంది. చైనాకు భారత్ పెద్ద మార్కెట్ మాత్రమే కాదు, ఆసియాలో కీలకమైన వ్యూహాత్మక శక్తి. కాబట్టి సరిహద్దు సమస్యను పెద్ద సంక్షోభంలా చూడకుండా నియంత్రించాలని, తిరిగి వాణిజ్యం, పెట్టుబడులు పెంచుకునేందుకు అనుకూల వాతావరణాన్ని ఏర్పచ్చుకోవాలని చైనా ఆకాంక్షిస్తోంది. పశ్చిమ దేశాల ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ వేదికను బలోపేతం చేయాలన్న ఆలోచన చైనా, భారత్ ఇతర సభ్యదేశాల్లో కూడా ఉంది. గ్లోబల్ సౌత్ దేశాలతో ఆర్థిక, రాజకీయ సహకారాన్ని పెంచుకోవాలని చైనా చూస్తోంది. ముఖ్యంగా డాలర్‌పై ఆధారపడడం తగ్గించే చెల్లింపు వ్యవస్థలు వంటి అంశాలకే ప్రాధాన్యం ఇవ్వాలని చైనా అభిప్రాయ పడుతోంది. ఇక చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సెప్టెంబర్ 12న ఢిల్లీలో బ్రిక్స్ సదస్సుకు హాజరైతే ఏడేళ్ల తరువాత భారత్‌లో ఆయన చేసిన తొలి పర్యటన అవుతుంది. బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరు కావడం భారత దేశానికి ఆర్థికంగా, దౌత్యపరంగా, భద్రతా పరంగా చాలా ముఖ్యమైన పరిణామం అవుతుంది. 2020 గల్వాన్ సంఘర్షణల తరువాత భారత్ చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్ష సమావేశం జరిగితే రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చాలా వరకు తగ్గే వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. చైనాతో సరిహద్దులో నిరంతరం భారీ స్థాయిలో సైనిక దళాల మోహరింపు కొనసాగించడం భారత్‌కు అత్యధిక వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారంగా కొనసాగుతోంది. జిన్‌పింగ్‌తో భేటీ వల్ల సరిహద్దు, వాణిజ్యం, పెట్టుబడులు తదితర ద్వైపాక్షిక అంశాలపై పురోగతి కనిపించే అవకాశం ఉంటుంది. ఆయనతోపాటు దాదాపు 400 మంది సభ్యుల ప్రతినిధి బృందం కూడా రావచ్చని రాయిటర్స్ వర్గాలు తెలిపాయి. ఈ బృందంలో వాణిజ్య దిగ్గజాలు ఉంటారని వారితో భారత్ చర్చలు జరిపి వాణిజ్య సంబంధాలను మరింత మెరుగుపర్చుకోడానికి వీలవుతుందని భావిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఇవి సప్లయి చైన్లు, సోలార్ ఎక్విప్‌మెంట్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తులు, తదితర రంగాలు విస్తరించడానికి దోహదపడుతుందని చెబుతున్నారు. 2020 గల్వాన్ సంఘర్షణల తరువాత భారత్ చైనా సంబంధాలు దెబ్బతిన్నాయి. మోడీ జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సులో ప్రత్యక్ష భేటీ జరిగే అవకాశం ఉన్నందున సరిహద్దు సమస్యను పూర్తిగా పరిష్కరించలేకపోయినా, సైనిక సంఘర్షణలు కొంతవరకు తగ్గుతాయని భావిస్తున్నారు. జిన్‌పింగ్ పర్యటనతో భారత్ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అనుకోరాదు, సరిహద్దు వివాదం ఎలా ఉన్నా హిందూ మహాసముద్రంలో చైనా కార్యకలాపాలపై భారత్ ఆందోళన చెందుతోంది. పాకిస్థాన్‌తో చైనా వ్యూహాత్మక సంబంధం ఎలాగూ ఉంది. అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అభ్యంతరాలు కొనసాగుతున్నాయి. బ్రిక్స్ అనుకున్న లక్షాలను సాధించేలా ప్రతినిధులతో చర్చలు సజావుగా సాగితే భారత్ బ్రిక్స్ వంటి సదస్సులను విజయవంతంగా నడిపించగలదన్న దౌత్య సందేశం ప్రపంచ దేశాలకు అందుతుంది.

# ఇరాన్‌పై ఆగని దురాగతం!



అమెరికా-ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై అక్రమంగా ఫిబ్రవరి 28న ప్రారంభించిన దాడులతో తలెత్తిన సంక్షోభానికి ఆరునెలలు నిండాయి.మిలిటరీ చర్యలతో ఇంకేమాత్రం ప్రయోజనం లేదని, ఇరాన్ లొంగేఘటం కాదని మిలిటరీ, సలహాదారులు తెగేసి చెప్పటంతో గత కొద్ది వారాలుగా దాడులు లేవు. బలప్రయోగానికి బదులు ఆర్థిక ఆంక్షలతో మరింతగా వత్తిడి తెచ్చేందుకు ట్రంప్ సరికొత్త ఆంక్షలను ప్రకటించాడు. ఇరాన్‌తో వాణిజ్య లావాదేవీలను జరిపే దేశాల మీద కూడా ఆంక్షలు విధిస్తామని చెప్పాడు. అయితే తాజా ఆంక్షలు కొత్తగా ఇరాన్‌కు చేసే హానేమీ లేదని పరిశీలకులు చెప్పేశారు. అయితే ఇలాంటి పరిణామాలను ఇరాన్ ముందే ఊహించింది. తమ పౌరులు కొంత మేరకు ఇబ్బందులు పడుతున్నారని నేతలు బహిరంగంగానే అంగీకరిస్తూ, తాజా ఆంక్షలను ఎదుర్కొనేందుకు తగిన చర్యలు తీసుకున్నామని కూడా ప్రకటించారు. ఇరాన్ చెప్పే మాటలు కొందరికి అతిశయో క్తిగా అనిపించవచ్చు గానీ గత ఆరు నెలల్లో వారు చెప్పిందే వాస్తవ మని, ట్రంప్ చెప్పి నట్లుగా జరగలేదని ఇప్పటికే రుజు వైంది. నాలుగైదు వారాల్లో టెహరాన్ సంగతి తేల్చేస్తామని, కాళ్ల బేరానికి తెస్తామని కోతలు కోశాడు. ఆరునెలల తరువాత వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ సంక్షోభం నుంచి బయటపడి నవంబరు మూడవ తేదీన జరిగే పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో ఓటర్ల ముందుకు ఎలా వెళ్లాలో అతగాడికి దిక్కుతోచటం లేదు. ఇరాన్‌పై దాడులకు మొత్తంగా అమెరికన్ పౌరులే కాదు, చివరికి స్వంత పార్టీ వారి మద్దతే రోజు రోజుకూ తగ్గుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇరాన్ చేతిలో అటు పరువూ పోయి ఇటు చేతి చమురు వదిలిస్తున్న నిర్వాకం గురించి అడిగే ప్రశ్నలకు వెర్రిచూపులు తప్ప ట్రంప్‌కు నోట మాట రావటం లేదు. పచ్చి అబద్దాలు చెబుతున్నాడు. హోర్ముజ్ జలసంధి తెరిచే ఉందని, అడపాదడపా ఇరాన్ వైపు నుంచి వస్తున్న కొన్ని క్షిపణలు, సముద్రంలో మందుపాతరలు అమర్చటం తప్ప నౌకల రవాణాకు ఎలాంటి ఆటంకం లేదని ప్రపంచాన్ని నమ్మించేందుకు చూడటం తాజా అబద్ధం. ఇరాన్‌తో ఎలాంటి ఒప్పందానికి వచ్చినా తాట వలుస్తామని బెదిరించి నప్పటికీ హోర్ముజ్ జలసంధిలో రెండుదేశాలూ కలసి నౌకలపై రాకపోకల రుసుము వసూలు చేసేందుకు ఇరాన్‌తో ఓమన్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై విధించిన తాజా ఆంక్షలు అక్రమని చైనా వాటిని తిరస్కరించింది. ఇరాన్ నుంచి అది ఇప్పటికీ పెద్ద మొత్తంలో ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నది. ఒక వేళ చైనా మీద కూడా ఆంక్షలు ప్రకటిస్తే కంటికి కన్ను పంటికి పన్ను మాదిరి బీజింగ్ కూడా బదులు తీర్చుకుంటుదని వేరే చెప్పనవసరం లేదు. గతేడాది ప్రకటించిన పన్నుల పట్ల అదే విధంగా వ్యహరించటంతో అమెరికా కాళ్లబేరానికి వచ్చి వెనక్కు తగ్గింది. ఒక్క ఇరానే కాదు, రష్యాతో లావాదేవీలు జరిపే దేశాల మీద కూడా ఆంక్షలు విధిస్తామని అది ప్రకటించింది. అయితే దాన్ని ధిక్కరించి మనదేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నప్పటికీ కిమ్మనటం లేదు. దీనర్థం ఏమిటి? మనదేశం అమెరికాతో ఇతర విషయాల్లో రాజీపడుతున్నందుకు ఈ మినహాయింపా? ఇరాన్ మీద ఏకపక్షంగా దాడులు ప్రకటించినపుడు ట్రంప్ చెప్పిందేమిటి, ఇప్పుడు చేస్తున్నదేమిటి ? టెహరాన్ ఒకటి రెండు నెలల్లోనే అణుబాంబును తయారు చేయగల సామర్థ్యాన్ని సమకూర్చుకున్నదని ఫిబ్రవరికి ముందు మీడియాలో కథనాలు రాయించారు. ఇరుగుపొరుగు దేశాలకు తలెత్తిన ముప్పును తప్పించేందుకు దాడులు చేసినట్లు చెప్పారు. దాని వలన ఎలాంటి ఫలితమూ రాలేదు. అసలు శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ ఎక్కడ దాచిందో కూడా కనిపెట్టలేక పోయాడు. తరువాత హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛగా రాకపోకలు సాగించేం దుకు అడ్డుపడుతున్న ఇరాన్‌ను దెబ్బతీసేం దుకు దాడులని చెప్పాడు. ఈ విషయంలో కూడా సాధించిందేమీ లేదు. ఇలా లక్ష్యాలను మారుస్తూ ఇప్పుడు ఆర్థిక వెలి ప్రచారాన్ని ప్రారంభించాడే. నిజానికి తనతో కలసి దుర్మార్గంలో నాటో దేశాలు పాలుపంచుకుంటాయని అమెరికా భావించాడు. కానీ, దాడులతో తమకు సంబంధం లేదని ఐరోపా దేశాలు అమెరికాను వెలివేశాయి. ఇరాన్ మీద దాడులకు విమానాలకు అవసరమైన ఇంధనం నింపుకొనేందుకు బల్గేరియా వంటి నాటో దేశాల్లో ఏర్పాట్లు చేసుకున్నది.అది తగదని టెహరాన్ హెచ్చరించిందే తప్ప ఎలాంటి చర్యలకూ దిగలేదు. అయితే అమెరికాకు బ్రిటన్ అప్పగించిన డిగోగార్సియా దీవిలోని మిలిటరీ స్థావరాలపై క్షిపణులను ప్రయోగించి తమ సత్తాఏమిటో చూడండని, దాని కంటే చాలా దగ్గరగా ఉన్న అలాంటి దేశాలకు ఒక సందేశాన్ని పంపింది. అవకాశవాదం లేదా తమకు రక్షణ కల్పిస్తుందనే విశ్వాసంతో గల్ఫ్ దేశాలు తమ గడ్డ మీద అమెరికా మిలిటరీ స్థావరాల ఏర్పాటుకు అవకాశమిచ్చాయి. వాటి మీద దాడులు చేసి తీవ్ర నష్టం కలిగించిన తీరు చూసి ఇరాన్ మీద దాడులు ఆపండని మీద వత్తిడి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధంగా ఆరునెలల్లో అనేక ఎదురుదెబ్బలు తిన్నప్పటికీ ట్రంప్‌నకూ అతగాడిని భరిస్తున్న అమెరికాకు బుద్ధిరాలేదు!

vaartha sandhya వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

# బ్రాహ్మణగూడ అయ్యగారి చెరువు శికం సర్వే ఫలితం సున్నా

**-దర్గాగా శిఖం భూమి కబ్జా అధికారులకు సవాలుగా కబ్జాదారులు**
**-నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు**
**-రెండు మూడు నెలలు గడుస్తున్నా కదలని యంత్రాంగం**








**హత్నూర మండలం (వార్త సంధ్య) ఆగస్టు 27.**
బ్రాహ్మణగూడ హత్నూర మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బ్రాహ్మణగూడ గ్రామంలోని అయ్యగారి చెరువు శికం భూమిపై అధికారులు దాదాపు ఆరు రోజుల పాటు సర్వే నిర్వహించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వే చేసిన ఫలితం మాత్రం సున్నాగా మిగిలిందని వారు ఆరోపిస్తున్నారు.
అయ్యగారి చెరువు శికం భూమిలో సుమారు 14 ఎకరాలు కబ్జాకు గురైనట్లు సర్వేయర్ చెబుతున్నారు. కబ్జాకు గురైన శికం భూమిని విముక్తి కల్పించి, అక్కడ కమర్షియల్ షెడ్లు నిర్మించవద్దని అధికారులు స్పష్టంగా చెప్పినప్పటికీ, కబ్జాదారులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా యథావిధిగా వరినాట్లు వేయడంతో పాటు కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
ఈ విషయంపై పలుమార్లు స్థానిక ఎమ్మార్వోకు పిటిషన్లు సమర్పించినప్పటికీ, నీటిపారుదల శాఖ ఏ ఈ శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శికం కబ్జాదారులపై ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. దాదాపు ఆరు రోజుల పాటు సర్వే చేసిన అధికారులు శికం భూమికి పకడ్బందీగా హద్దుబందులు ఏర్పాటు చేయకపోవడమే మళ్లీ కబ్జాలకు కారణమని గ్రామస్తులు అంటున్నారు, హద్దులు స్పష్టంగా ఏర్పాటు చేసి, శికం భూమిని రక్షించే చర్యలు చేపట్టినట్లయితే తిరిగి కబ్జాకు గురయ్యే పరిస్థితి ఉండేది కాదని గ్రామస్తులు చెబుతున్నారు. కబ్జాదారులకు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వ శికం భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టంగా హెచ్చరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని వారు అంటున్నారు. వరుసగా పత్రికా ప్రకటనలు, వార్తా కథనాలు వెలువడుతున్నప్పటికీ బ్రాహ్మణగూడ అయ్యగారి చెరువు శికం విషయంలో అధికారులు ఎందుకు ఇంత మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయ్యగారి చెరువు భవిష్యత్ తరాలకు ఎంతో కీలకమని, శికం భూమి కబ్జాకు గురైతే చెరువు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోయి భవిష్యత్తులో చెరువు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శికం భూమి ఆక్రమణల వల్ల చెరువులోకి నీరు చేరే మార్గాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు.
ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి, సర్వేలో గుర్తించిన శికం భూమికి పకడ్బందీగా హద్దులు ఏర్పాటు చేయాలి. శికం భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా నిర్మిస్తున్న కమర్షియల్ షెడ్లపై కూడా చర్యలు చేపట్టాలి. గ్రామస్తులకు, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన భూమి కబ్జా

**-రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టు**
**-పేరుకే పేదల ప్రభుత్వం భూములు ఏసీ రూములు ఫామ్ హౌస్లు**
**-ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ బడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు**







**హత్నూర మండలం (వార్త సంధ్య) ఆగస్టు 27.**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో 336 సర్వే నెంబర్లు లో ఉన్న అసైన్డ్ భూమిని కొన్న అమ్మిన వారిపై చట్టారీత్యా నేరం కేసులు నమోదు చేస్తామని గతంలో హత్నూర మండల తాసిల్దార్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ ..గతంలో ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన భూములు ఆ భూములు ఎలా ఆక్రమించుకుంటారని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిని పంట పండించుకోవడానికి మాత్రమే అన్నారు. నూతన భూ చట్టాన్ని ఆసరాగ ప్రాబ్బపాలతో మళ్లీ నూతన పట్టా పాస్ పుస్తకలతో రికార్డులోకి ప్రభుత్వ భూమి రికార్డు లోకి ఎలా మారుతాయి అని అంటున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు నేతల సహాయంతో చక్రం చెప్పి తప్పుడు పాత్రలతో తిరిగి రికార్డులోకి వస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూమిని ఒక వ్యక్తి నోటరీ చేసుకొని అసైన్డ్ ల్యాండ్ అగ్రిమెంట్ చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు గత కొంతకాలం నుండి భూములకు రెక్కలొచ్చిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే ప్రభుత్వం భూమి ఖాళీగా కనిపించిందా ఇక అంతే సంగతులు పక్క రికార్డులు మరో పక్క పేదల భూములు కబ్జా కోరల్లో ముంచేస్తున్నారు. కోట్లకు విలువ చేసే భూములను యదేచ్ఛగా కబ్జాకు గురి చేస్తున్నారు కొంతమంది దళారులు ఇప్పుడే అదే పరిస్థితి నెలకొన్ని కాసాల గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ప్రభుత్వం అధికారుల అండ దండలతో రాజకీయ నాయకుల ప్రమేయంతో యథేచ్ఛగా కబ్జా చేసి రుణములు నిర్మించి బిల్డింగ్స్ గ్రామపంచాయతీ పర్మిషన్లు లేకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అసైన్మెంట్ పేరుతో కబ్జా చేయగా మరి కొంత మంది డూప్లికేట్ డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వం భూములు పోగా వేశారు. దీనికి ప్రధాన సూత దారులు రెవెన్యూ ఆఫీసర్లు కారణం అంటున్న బహిరంగ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పలుమార్లు కంప్లైంట్ లు ఇచ్చిన పట్టించుకోని రెవెన్యూ యంత్రం గత ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమి ప్రభుత్వ భూమి కేటాయించిన భూమి పట్టేదారి ఉన్నారా లేదా ఇతరులు ఉన్నారా అని చెప్పిన పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూములు అమ్మిన కొన్న చట్టరీత్యా నేరమని తేల్చి చెప్పిన ప్రభుత్వం అసైన్మెంట్ భూములు పట్టా గా ఎలా మారుతున్నాయని అన్నారు ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ లోపల డైరీ ఫార్మ్ బిల్డింగ్ కట్టుకోవడంతో చూసి చూడనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అంటూ కాసాల గ్రామ ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం భూమిని భూమిని చర్చించి ప్రభుత్వం భూములో నిర్మించిన ఫామ్ హౌస్ ను తొలగించి వేయాలని గ్రామ ప్రజలు అంటున్నారు. నిర్మాణాలు చేసిన వారిపై చట్టరిత చర్యలు చేపట్టి కబ్జాకు గురైన ప్రభుత్వం భూమిని కాపాడాలని అంటూ కాసాలా గ్రామం ప్రజలు అధికారులను కోరారు

## ఓటర్ జాబితాలో అర్హులందరి పేర్లు ఉండాలి

**- 18 ఏళ్లు నిండిన యువత ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి**



**మునుగోడు, (వార్త సంధ్య) ఆగస్టు 27.**
అర్హత ఉన్న ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్‌నేత సూచించారు. మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పున్న కైలాష్‌నేత మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటు హక్కు పొందేందుకు ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఇప్పటికే ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కోరారు. వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని సూచించారు. గ్రామసభలో తహసీల్దార్ నేలపట్ల నరేష్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు, కొత్త నమోదు కోసం సంబంధిత సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.
గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందే యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.
ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, అర్హులైన వారు ఓటరుగా నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు లేదా తప్పులు ఉంటే అధికారులకు తెలియజేయాలని నాయకులు, అధికారులు సూచించారు. "ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలం.. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి" అని పున్న కైలాష్‌నేత పేర్కొన్నారు. గ్రామసభలో ప్రజలు, అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ సవరణ ఫేజ్-2పై అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి



**(వార్త సంధ్య) ఆగస్టు 27.**
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ఓటర్ సవరణ ఫేజ్-2 కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఓటర్లకు సంబంధించిన వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటర్ సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలతో సవరణలు చేసుకునే విధానాన్ని వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గ్రామస్తులు వీరమల్ల జగదీష్, దాసరి తిరుపతయ్య, ఉడుత పెద్ద వెంకటయ్య, నేలపట్ల అంజయ్య, జూనియర్ రజిత, గ్రామ పాలన అధికారి యాదయ్య, బి.ఎల్.ఓ లు చింతకుంట్ల అంజమ్మ, గంటెల చంద్రయ్య, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ సిఐ ముత్తు యాదవ్ పైన విధించిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలి..



**హైదరాబాద్ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
బూడిద మల్లికార్జున్ యాదవ్ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు
రాజకీయ ఒత్తిళ్ల కారణంగా జూబ్లీహిల్స్ సిఐ ముత్తు యాదవ్ ను సస్పెండ్ చేయడం సరికాదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ అన్నారు ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం చేసిన ఆరోపణలను ఆధారంగా బీసీ వర్గానికి చెందిన పోలీసు అధికారిని టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదు అని అన్నారు. ఈ ఘటనపై ఉన్నత అధికారులు విచారణ జరిపి సిఐ ముత్తు యాదవ్ పైన సస్పెన్షన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ. అదేవిధంగా రాబోయే రోజుల్లో బిసి అధికారుల పైన అనుచితంగా వ్యవహరిస్తుంటే బిసి విద్యార్థి సంఘం ఉరుకోపోము అని అన్నారు.

## అన్నా నీకు రక్షణ... హెల్మెట్ అన్నకు రక్షణ... రాఖీ కట్టే చెల్లి కోసం హెల్మెట్ ధరించు

**-ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయండి..**
**-రాఖీ పౌర్ణమి సందర్భంగా హత్నూర మండల ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు ఎస్పై శ్రీధర్ రెడ్డి.**




**సంగారెడ్డి జిల్లా (వార్త సంధ్య) ఆగస్టు 27.**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎస్పై శ్రీధర్ రెడ్డి హృదయపూర్వక రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని ఎస్పై తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎస్పై శ్రీధర్ రెడ్డి అన్నారు. రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, బస్టాండ్లు, మహిళలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో షీ టీమ్స్ నిరంతరం నిఘా కొనసాగిస్తాయని అన్నారు. మహిళలు, బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా లేదా అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపించినా వెంటనే హత్నూర మండల షీ టీమ్ నంబర్ 8712656752కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు రాఖీ పౌర్ణమి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# క్రమశిక్షణ విద్యతోనే పేదరికాన్ని జయించొచ్చు





-ప్రముఖ సినీ నిర్మాత, సామాజికవేత్త, లయన్ బి శ్రీనివాస్ రెడ్డి

-ప్రముఖ సామాజికవేత్త లయన్ కవిత హీరానందాని స్పష్టీకరణ

-నాగోల్ సాయినగర్ గుడిసెలోని నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**ఎల్బీనగర్ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
నేటి పోటీ ప్రపంచంలో విద్యను మించిన సంపద లేదని, నేటి యువతరం స్వశక్తితో పాటు భారతీయ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి చాటి చెప్పడానికి విద్య ఎంతో సులభమైన మార్గమని ప్రముఖ సినీ నిర్మాత, సామాజికవేత్త, లయన్ బి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ సాయినగర్ గుడిసెల్లో నివాసం ఉంటున్నటువంటి నిరుపేద విద్యార్థులకు ప్రముఖ సామాజికవేత్త లయన్ కవిత హీరానందాని, ప్రముఖ సినీ రచయిత బి వెంకటరమణతో కలిసి విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డురాదని, క్రమశిక్షణ గల విద్యను నేర్చుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల విద్య ఎంతో కీలకమని, విద్యతోపాటు విద్యార్థులకు అనుకోగా ఉన్నటువంటి క్రీడారంగంలో కూడా విద్యార్థులు రాణించాలని వారు విద్యార్థులకు సూచించారు. పేద విద్యార్థులను ఆదుకోవడానికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ పండుగకు ఎంతో విశిష్ట స్థానం

-సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**రామగిరి, (వార్త సంధ్య) ఆగస్టు 27.**
రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం నాడు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో రక్షాబంధన్ పండుగకు ఎంతో విశిష్ట స్థానం ఉందన్నారు. అక్కాతమ్ముళ్లు, అన్నచెల్లెళ్ల అనుబంధానికి ఈ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో ఒకరికొకరు తోడుగా ఉంటూ సోదరభావాన్ని చాటాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యాలకై గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల విద్యార్థినులు తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,ముఖ్య అతిథులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కెక్కర్ల ఉషా అశోక్,అల్లి రమేష్, పున్నం మణి తేజ, నాయకులు భోగే సతీష్, బొంగురాల రవి,ఇజ్జగిరి సంపత్,ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సిం గ్ రావు



**మెట్‌పల్లి (వార్త సంధ్య) ఆగస్టు 27.**
మెట్‌పల్లి పట్టణంలోని జు వ్వాడి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించు కుని నిర్వహించిన రక్షాబం ధన్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవ ర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జు వ్వాడి నర్సింగ్ రావు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా మ హిళా సోదరీమణులు జు వ్వాడి నర్సింగ్ రావు కి మరి యు మెట్ పల్లి మున్సిపల్ కమీషనర్ కి ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపారు. సోద ర-- సోదరీమణుల మధ్య ప్రే మ, ఆప్యాయత, అనుబం ధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగను జువ్వా డి భవన్‌లో ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మ హిళా సోదరీమణులకు ర క్షాబంధన్ శుభాకాంక్షలు తె లియజేస్తూ, ప్రతి కుటుం బంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం, శాంతి వెల్లివిరి యాలని ఆకాంక్షించారు. మ హిళల భద్రత, సంక్షేమం, గౌ రవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని ఆ యన పేర్కొన్నారు.ఈ కా ర్యక్రమంలో మహిళా సోద రీమణులు,కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నా యకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో సర్ ప్రక్రియపై అవగాహన కార్యక్ర మం



**మెట్ పల్లి (వార్త సంధ్య) ఆగస్టు 27.**
మల్లాపూర్ మండల కేంద్రం లో గురువారం గ్రామ పంచా యతీ లో 'సర్ ' ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, సవర ణలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ ని ర్వహించారు.గ్రామ పంచా యతీ సర్పంచ్ చిట్యాల ల క్ష్మణ్ మాట్లాడుతూ ఓటర్లు తమ వివరాలను పరిశీలిం చుకుని, అవసరమైన మా ర్పులు, చేర్పులు చేసుకోవా ల్సిన విధానంపై బీ. ఎల్. ఓ లు ఓటర్ల కు అవగాహన క ల్పించాలని అన్నారు.ఈ కా ర్యక్రమంలో ఉప సర్పంచ్ గ డ్డం సోమరెడ్డి,కార్యదర్శి గూ రుడు శ్రీను,అసిస్టెంట్ మనో హర్ రెడ్డి,జిపీఓ జల, కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లసోమయ్య,నాయకులు పూంద్రలక్ష్మారెడ్డి,వి.డి.సి చైర్మన్ క్యాతం సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ గంగ నర్సయ్య, మరిపెల్లి మల్లయ్య, డబ్బ రమేష్ రెడ్డి,మేకల సతీష్, వార్డు సభ్యులు ముష్కరి ర మేష్, అరికుప్పల చిన్న రా జం,శనిగారపు లావణ్య -న రేష్,కదుర్క లక్ష్మి- రాజేంద ర్, మొరపు లక్ష్మి ,కాశవత్తు ల లక్ష్మి- గంగారెడ్డి,ఎనుగం టి నరేష్, ముత్యాల గంగా రాజం,షబ్బీర్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,బీఎల్వోలు తదితరు లు పాల్గొన్నారు.

# పన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో రూ.4 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణం

-భూమిపూజ చేసి ముగ్గు పోసిన సర్పంచ్ చిందం మహేష్

-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవకు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల కృతజ్ఞతలు



**రామగిరి,(వార్త సంధ్య) ఆగస్టు 27.**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి దిశగా మరో అడుగు పడింది. జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డి ఎం ఎఫ్ టి) నిధుల ద్వారా పన్నూర్ గ్రామంలోని ఎం పి పి ఎస్ ఉప్పర్ల కేశారం పాఠశాలలో నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరయ్యాయి.తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో పన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులు మంజరు కావడం పట్ల గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గురువారం నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.గ్రామంలోని విద్యా సంస్థల అభివృద్ధికి నిత్యం సహకరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడి, విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ గ్రామంలో ఓటర్ నమోదు,తప్పొప్పుల సవరణకు గ్రామ సభ

డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు




**రామగిరి,(వార్త సంధ్య) ఆగస్టు 27. :**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్ నమోదు, తప్పొప్పుల సవరణకు సంబంధించి గ్రామ సభ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వివిధ సమస్యలు,అభ్యంతరాలు,వివరాల సవరణకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.గ్రామ సభలో డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస పాల్గొని, తప్పొప్పుల సవరణ ప్రక్రియ,అవసరమైన ఆధారాలు,దరఖాస్తుల పరిశీలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకుని,ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత ఆధారాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మాట్లాడుతూ,గ్రామస్తుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.గ్రామ సభ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభలో పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాలకవర్గం నాయకులకు రాఖీలు కట్టిన విద్యార్థినిలు



**మెట్ పల్లి (వార్త సంధ్య) ఆగస్టు 27.**
మల్లాపూర్ మండల కేంద్రం లో గురువారం గ్రామపంచా యతీ ఆవరణలో గ్రామ స భ జరిగింది. గ్రామ సభలో మల్లాపూర్ పంచాయతీ పా లకవర్గం సభ్యులకు మరి యు నాయకులకు ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ప్రి న్సిపాల్ భూమేశ్వర్ ఆధ్వ ర్యంలో రాఖీలు కట్టి రక్షాబం ధన్ శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ సందర్భంగా గ్రా మ పంచాయతీ సర్పంచ్ చి ట్యాల లక్ష్మణ్,ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి మాట్లాడు తూ మల్లాపూర్ గ్రామస్తులు అందరికీ రాఖీ పండుగ శు భాకాంక్షలుతెలియజేశారుఈ కార్యక్రమంలో మల్లాపూ ర్ దేవాలయాల అభివృద్ధి క మిటీ అధ్యక్షులు క్యాతం సురేష్ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అరికుప్ప ల చిన్న రాజం, ఎనుగంటి నరేష్,శనిగారపు లావణ్య -నరేష్ అల్లె లత -చంద్ర య్య,కదుర్క లక్ష్మి-రాజేంద ర్ , ఏనుగు లక్ష్మి,- ఏ.వి.ఆర్, వి.డి.సి ఉపాధ్యక్షులు గంగ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సో మయ్య,నాయకులు పూంద్ర లక్ష్మా రెడ్డి,పెద్దిరెడ్డి లక్ష్మణ్, ముద్దం శరత్ గౌడ్,బండి లింగ స్వామి గౌడ్,మిట్టపల్లి జీవన్ రెడ్డి,డబ్బ రమేష్ రె డ్డి, బుజ్జితల్లి మకిలి రాకేష్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఏఎస్‌బిఎల్ లెగసీ ప్రాజెక్ట్ ప్రారంభం




**హైదరాబాద్,(వార్త సంధ్య) ఆగస్టు 27.**
: సెంట్రల్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏఎస్‌బిఎల్ తన కొత్త నివాస ప్రాజెక్ట్ ఏఎస్‌బిఎల్ లెగసీని ప్రారంభించినట్లు ఏఎస్‌బిఎల్ సీఈఓ, వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 7.97 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో జి ప్లస్ 50 అంతస్తుల మూడు టవర్లు, 3, 4 బీహెచ్‌కే గృహాలు ఉన్నాయన్నారు. రూ.1.99 కోట్ల ప్రారంభ ధరతో అందుబాటులో ఉండే ఈ ప్రాజెక్ట్‌లో 74 వేల చదరపు అడుగుల క్లబ్‌హౌస్, 50కి పైగా సౌకర్యాలు, 73.25 శాతం ఓపెన్ స్పేస్ ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ హైదరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీలకు డిమాండ్ ఉన్నప్పటికీ, పెద్ద స్థలాల కొరత కారణంగా సరఫరా తక్కువగా ఉందన్నారు. లెగసీలో స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్, ఫుట్‌సాల్, పికిల్‌బాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, క్రికెట్ నెట్స్, స్కేటింగ్ రింక్, జాగింగ్ ట్రాక్, పెట్ పార్క్ తదితర సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2017లో స్థాపితమైన ఏఎస్‌బిఎల్ ఇప్పటికే ఏఎస్‌బిఎల్ బ్రాడ్‌వే, ఏఎస్‌బిఎల్ ల్యాండ్‌మార్క్ వంటి ప్రాజెక్టులను చేపట్టినట్లు తెలిపారు.

వార్త సంధ్య

## ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్‌లో పర్యటించనున్న మోదీ..

**ఎస్‌సీవో సదస్సుకు హాజరు**



**న్యూఢీల్లీ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్‌లలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కిర్గిస్తాన్‌లో జరిగే ఎస్‌సీవో 2026 సదస్సుకు హాజరవుతారు. సెంట్రల్ ఆసియా దేశాలైన ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్‌లతో ద్వైపాక్షిక, వ్యాపార, వాణిజ్య బంధాలను బలోపేతం చేసేందుకు ఈ పర్యటన ఉపయోగపడనుంది. ఎస్-సీవో సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ అవుతారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు మోదీ ఉజ్బెకిస్తాన్ వెళ్తున్నారు. ఆగస్టు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో పర్యటిస్తారు. అక్కడ ఆ దేశ అధ్యక్షుడితో చర్చలు జరుపుతారు. పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఎనర్జీ, ఎడ్యుకేషన్ వంటి అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అలాగే, తాష్కెంట్‌లో ఉన్న శాస్త్రి మెమోరియల్, మహాత్మా గాంధీ సెంటర్‌లను కూడా మోదీ సందర్శిస్తారు. ప్రధాని హోదాలో మోదీ ఉజ్బెకిస్తాన్ వెళ్లడం ఇది నాలుగోసారి. రెండు దేశాలు సంబంధాలు మరింత బలోపేతం చేసుకుంటున్నాయని భారత విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. మోదీ ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం అక్కడినుంచి బయల్దేరి కిర్గిస్తాన్ వెళ్తారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1న ఆ దేశ రాజధాని బిష్కెక్‌లో పర్యటిస్తారు. అక్కడే ఎస్‌సీవో సదస్సు జరగనుంది. అలాగే, అక్కడ కిర్గిస్తాన్ అధ్యక్షుడు సదైర్ ఝపారోవ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

## మణిపూర్‌లో హింస..


**- వాహనంపై ఉగ్రవాదుల దాడి.. నలుగురు నాగా పౌరులు మృతి**



**న్యూఢీల్లీ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
నిరంతరం హింసతో ఆందోళనకరంగా ఉండే మణిపూర్‌లో మరోసారి హింసాత్మక ఘటన జరిగింది. ఒక వాహనంపై ఉగ్రవాదులు దాడి చేసి, నలుగురిని హతమార్చారు. మరొకరు గల్లంతయ్యారు. ఈ ఘటన మణిపూర్‌లోని కాంగ్‌గోక్పి జిల్లాలో, మకుయి అషాంగ్-తబాంబా నాగా ప్రాంతాల మధ్య గురువారం జరిగింది. ఇది నాగా పౌరులు ఎక్కువగా ఉండే ప్రాంతం. ఈ ఘటనకు సంబంధించి సాయుధులైన ఉగ్రవాదులు ఈ ప్రాంతంలో వెళ్తున్న ఒక వాహనంపై దాడి చేశారు. వాహనంలో ఉన్న లియాంగ్మై నాగ తెగకు చెందిన నలుగురు పౌరులను హతమార్చారు. మరొకరిని తమ వెంట తీసుకుని వెళ్లారు. అతడి గురించిన సమాచారం ఏమీ తెలియరాలేదు. ఈ ఘటన గురంచి సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాయి. నలుగురి మృతదేహాల్ని సేనాపతి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కనిపించకుండా పోయిన ఒక్కరి కోసం, ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాగా తెగ పౌరుల నుంచి ఉద్రిక్తత తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు అదనపు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై స్థానిక నాగ తెగ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడికి నిరసనగా స్తానికంగా ఉన్న అన్ని షాపులు, వ్యాపార సంస్తల్ని మూసివేశారు. ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు నాగా పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఎన్‌పీవో) బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ దాడికి గల కారణాలు.. దాడి చేసింది ఎవరు అనే అంశాలు తెలుసుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

## 100 మంది చైనా దేశస్థులు మిస్సింగ్..

**-270కి చేరిన మృతుల సంఖ్య**



**కాట్మాండు: (వార్త సంధ్య) ఆగస్టు 27.**
నేపాల్‌లో బుధవారం సంభవించిన ఆకస్మిక వరదల్లో 100 మంది చైనా దేశస్థులు గల్లంతు అయినట్లు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ తెలిపారు. నేపాల్‌తో నిత్యం కమ్యూనికేట్ చేస్తున్నామని లిన్ పేర్కొన్నారు. జాయింట్ రెస్క్యూ ఆపరేషన్ కోసం నేపాల్‌కు సహకరిస్తున్నట్లు చైనా పేర్కొన్నది. నేపాల్ అవసరాలకు తగినట్లు ఎమర్జెన్సీ సహాయాన్ని అందించనున్నట్లు చైనా వెల్లడించింది. టిబెట్‌లోని గిరాంగ్ కౌంటీలో కొండచరియలు విరిగిపడడం వల్ల చోటుచేసుకున్న వరదల్లో మిస్సైన వారి సంఖ్య 558గా ఉన్నట్లు చైనా టీవీ పేర్కొన్నది. దీంట్లో 260 మంది విదేశీ వ్యక్తులు ఉన్నారు. వీరికి తోడు నేపాల్‌లో మరో 826 మంది గల్లంతు అయినట్లు అధికారులు చెప్పారు. ఇక నేపాల్ వరదల్లో మృతిచెందిన వారి సంఖ్య 270కి చేరుకున్నది. నేపాలీ పోలీసులు తాజాగా తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడించారు. బురద వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల నుంచి 270 మంది మృతదేహాలను రికవరీ చేసినట్లు నేపాలీ పోలీసులు చెప్పారు.

# భార్య పుట్టింటికి వెళ్లాలంటే భర్త అనుమతి అక్కర్లేదు

**న్యూఢీల్లీ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
వివాహ బంధం లో భార్యపై భర్త ఆధిపత్యం చెలాయించకూడదని కర్ణాటక హైకోర్టు స్పష్టంచేసింది. పెళ్లి చేసుకున్నంత మాత్రాన భార్య ఇంటి పనులు చేయాలి, అత్తమామలను తప్పనిసరిగా చూసుకోవాలి. పుట్టింటికి వెళ్లాలంటే భర్త అనుమతి తీసుకోవాలనే నిబంధన ఏదీ లేదని పేర్కొంది. వివాహం అంటే పరస్పర గౌరవం, నమ్మకం, సమానత్వంతో కొనసాగాల్సిన బంధమని కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ చిల్లకూరు సుమలత ధర్మాసనం ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛ, ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన అవసరాన్ని కోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. బెంగళూరు రూరల్ జిల్లాకు చెందిన సతీష్ అనే వ్యక్తి తన భార్య, కుమార్తెకు కుటుంబ న్యాయస్థానం నెలకు రూ.9,000 చొప్పున భరణం చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాడు. తన భార్య ఇంటి పనులు చేయడం లేదని, తన తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, తన అనుమతి తీసుకోకుండానే తరచూ పుట్టింటికి వెళ్తోందని అతడు పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ వాదనలపై కోర్టు తీవ్రంగా స్పందించింది. భర్త చేసిన ఆరోపణలను పరిశీలిస్తే భార్యను కుటుంబసభ్యురాలిగా కాకుండా



ఇంటి పనుల కోసం ఉంచుకున్న వ్యక్తిగా భావిస్తున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. భార్య తన తల్లిదండ్రులను కలవడానికి పుట్టింటికి వెళ్లాలంటే భర్త లేదా అత్తమామల అనుమతి తీసుకోవాలనే ఆలోచనను కోర్టు ప్రశ్నించింది. ఒక మహిళ తన తల్లిదండ్రులను కలవడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. భార్య ఎక్కడికి వెళ్లాలి, ఎవరిని కలవాలి అనే విషయాలను పూర్తిగా భర్త నియంత్రించడం సరైన పద్ధతి కాదని కోర్టు పేర్కొన్నది. ఇలాంటి ఆంక్షలు మహిళ వ్యక్తిగత స్వేచ్ఛను దెబ్బతీసే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇంటి పనులన్నీ భార్యే చేయాలనే భావన సరికాదని హైకోర్టు స్పష్టంచేసింది. కుటుంబ జీవితంలో భార్యాభర్తలు ఇద్దరూ బాధ్యతలను పరస్పరం పంచుకోవాలని పేర్కొన్నది. అలాగే వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా వారి సొంత పిల్లలపై ఉంటుందని కోర్టు తెలిపింది. అత్తమామలను చూసుకోవడాన్ని కోడలిపై తప్పనిసరి బాధ్యతగా మోపడం సమంజసం కాదని స్పష్టంచేసింది. కోడలు అత్తమామలకు సేవ చేయడం ఆమె ఇష్టంతో జరగాలి తప్ప, బలవంతం చేయడం సరికాదని పేర్కొన్నది. వివాహ బంధం కేవలం కొన్ని ఆచారాలు, సంప్రదాయాలతో ఏర్పడే సంబంధం కాదని కోర్టు పేర్కొన్నది. భార్యాభర్తల మధ్య ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం, సహకారం ఉండాలని తెలిపింది. లింగం ఆధారంగా మహిళల స్వేచ్ఛను పరిమితం చేయడం రాజ్యాంగం అందించే సమానత్వ సూత్రాలకు విరుద్ధమని కోర్టు అభిప్రాయపడింది. భార్య, కుమార్తెకు రోజుకు రూ.150 చొప్పున కూడా భరణం చెల్లించలేనని భర్త చేసిన అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది.

# లాటరీలను ప్రవేశపెట్టనున్న హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం..

**-27 ఏళ్ల తర్వాత తొలిసారి**

**న్యూఢీల్లీ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
తమ రాష్ట్రంలో లాటరీలు ప్రవేశపెట్టేందుకు హిమాచల్ ప్రభుత్వం సిద్ధమైంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న హిమాచల్ ప్రదేశ్.. లాటరీల ద్వారానైనా ఎంతోకొంత ఆదాయం సంపాదించుకోవాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశంలో లాటరీలకు అనేక రాష్ట్రాలు వ్యతిరేకం. 28 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలు మాత్రమే లాటరీలకు అనుమతిస్తున్నాయి. అందులోనూ వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ, ఆజమాయిషీ ఉంటుంది. లాటరీల వ్యసనంలో పడి ప్రజలు తమ సొమ్మును టిక్కెట్ల కోసం ఖర్చు పెట్టి ఇంకా ఇబ్బందుల పాలవుతారనే ఉద్దేశంతో ప్రభుత్వాలు లాటరీలను అనుమతించడం లేదు. అయితే, ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం లాటరీలు అనుమతించాలని నిర్ణయించింది. అది కూడా రాష్ట్రంలో 27



సంవత్సరాల తర్వాత లాటరీలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి కారణం ఉంది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. దాదాపు రూ.లక్ష కోట్ల లోటులో ఉంది. అందుకే ఆదాయం పెంచుకునే మార్గాలపై దృష్టిపెట్టింది. దీనిలో భాగంగా లాటరీలను ప్రవేశపెడుతోంది. వీటి ద్వారా ఏడాదికి కనీసం రూ.50 కోట్ల ఆదాయమైనా వస్తుందని భావిస్తోంది. లాటరీల ప్రక్రియ నిర్వహించేందుకు అర్హత కలిగిన సంస్థల నుంచి ఈ టెండర్లను ఆహ్వానించింది. టెండర్ దక్కించుకున్న సంస్థలు ఆన్‌లైన్‌తోపాటు, పేపర్ టిక్కెట్ల అమ్మకాలకు బాధ్యత వహించాలి. ఈ సంస్థలే అధికారిక ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి. అధీకృత ఆఫ్‌లైన్ స్టోర్స్‌తోపాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ టిక్కెట్లు అమ్ముతాయి. సెప్టెంబర్‌లో టెండర్ల ప్రక్రియ మొదలవుతుంది. మరో రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేసి, త్వరలోనే లాటరీలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. కుదిరితే దీపావళి నుంచి లాటరీ టిక్కెట్ల అమ్మకాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. టిక్కెట్లు అమ్మడైన తర్వాత ప్రతి రోజు గరిష్టంగా 12 డ్రాలు తీయాలని భావిస్తోంది. అలాగే, ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డే, గాంధీ జయంతి వంటి జాతీయ సెలవు దినాల్లో మాత్రం ఎలాంటి డ్రా తీయరు. దీపావళి, నూతన సంవత్సరంతోపాటు మరో పండుగ రోజున పెద్ద డ్రా తీస్తారు. ఇతర రాష్ట్రాలు ఇప్పటికే లాటరీల ద్వారా భారీ ఆదాయం పొందుతున్నాయి. పంజాబ్ ఏటా రూ.235 కోట్ల ఆదాయాన్ని పొందుతుంటే, కేరళ ఏకంగా రూ.13,582 కోట్లు ఆర్జిస్తోంది.

# నేపాల్‌లో వరదలు.. చైనానే కారణమంటున్న నేపాల్..

**న్యూఢీల్లీ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
నేపాల్‌లో బుధవారం సంభవించిన ఆకస్మిక వరదలు 178 మందికిపైగా ప్రాణాల్ని బలిగొన్న సంగతి తెలిసిందే. వందల మంది గల్లంతయ్యారు. భారీ ఆస్తి నష్టం సంభవించింది. అయితే, ఉన్నట్లుండి ఈ స్థాయిలో ఆకస్మిక వరదలు సంభవించడానికి గల కారణాలపై చర్చ జరుగుతోంది. దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో చైనాపై కూడా నేపాల్ ఆరోపణలు చేస్తోంది. చైనా నిర్మిస్తున్న డ్యామే ఇందుకు కారణమని నేపాల్ ఆరోపిస్తోంది. అంతేకాదు.. ఈ వరదల్ని ముందుగానే గుర్తించి, హెచ్చరించే టెక్నాలజీ చైనా వద్ద ఉన్నప్పటికీ.. తమకు సమాచారం ఇవ్వలేదని కూడా చైనా ఆరోపిస్తోంది. నేపాల్ వాదన ప్రకారం.. చైనా సరిహద్దులో విపత్తుల్ని ముందుగా గుర్తించే టెక్నాలజీ ఆ దేశం వద్ద ఉంది. అంటే, నేపాల్-చైనా సరిహద్దులో తలెత్తిన ఈ వరదల్ని



ముందుగా గుర్తించే టెక్నాలజీని చైనా కలిగి ఉంది. ఆ దేశంలో ఈ అంశంపై ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తుంటుంది. కానీ, తమకు మాత్రం చైనా ఈ విషయాన్ని వెల్లడించలేదని నేపాల్ ఆరోపిస్తోంది. ఒకవేళ చైనా ముందుగానే తమను హెచ్చరించి ఉంటే, ఇంత భారీ నష్టం తప్పేదని నేపాల్ అభిప్రాయపడుతోంది. చైనా ఉద్దేశపూర్వకంగానే ఈ విషయాన్ని దాచిపెట్టిందని నేపాల్ ఆరోపిస్తోంది. తాము చైనా వల్ల నిరంతరం ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నామని నేపాల్ అభిప్రాయపడింది. చైనా చేస్తున్న చర్యల వల్ల తమ దేశం ఎందుకు నష్టపోవాలని నేపాల్ మేధావులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు నేపాల్ చేసిన ఆరోపణల్ని చైనా ఖండించింది. ఈ మేరకు నేపాల్‌లోని చైనా రాయబార కార్యాలయం ఒక ప్రకటన చేసింది. 'చైనా వైపు సంభవించిన జియోలాజికల్ డిజాస్టర్ డ్యామ్ కారణంగా నేపాల్‌లో ఆకస్మిక వరదలు సంభవించాయి అనేది పూర్తి అబద్ధం. ఏదైనా భూకంపం లేదా భూకంపంలాంటి మంచు పర్వతం కూలిపోవడం వల్ల నేపాల్‌లో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ కారణంగానే నేపాల్‌లో ప్రజలు కొట్టుకుపోయారు. ఆరోపణలతో ఏం సాధించలేం. అదే సహకరించుకుంటే ప్రాణాలు కాపాడవచ్చు" అంటూ చైనా పేర్కొంది.

## మరాఠీ రాని ట్యాక్సీ డ్రైవర్లకు మహారాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్..

**-ఏడాదిపాటు గ్రేస్ పీరియడ్**


**న్యూఢీల్లీ (వార్త సంధ్య) ఆగస్టు 27.**
మహారాష్ట్రలోని మరాఠీ రాని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. మరాఠీ భాష నేర్చుకునేందుకు ఏడాది గ్రేస్ పీరియడ్ విధించింది. అంటే, మరాఠీ రాకపోయినా ఏడాదిపాటు డ్రైవర్లుగా కొనసాగవచ్చు. ఏడాదిలోపు మరాఠీ భాష నేర్చుకోవాలి. మహారాష్ట్రలో ఆటోలు, కార్లు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా మరాఠీ నేర్చుకోవాల్సిందే అంటూ ఇటీవల అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా ఆప్ బేస్డ్ డ్రైవర్లు మరాఠీ నేర్చుకోవడాన్ని తప్పనిసరి చేసింది. మరాఠీ రాకుంటే వారికి అనుమతులు రద్దు చేస్తామని, రాష్ట్రంలో వాహనాలు నడపడానికి



అనుమతివ్వబోమని తెలిపింది. దీనిపై మరాఠీ యేతర డ్రైవర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వారు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయం పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ఉందని, ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆటో రిక్షా, ట్యాక్సీ డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు తాజాగా సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ను కలిశారు. తమకు మరాఠీ నేర్చుకునేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. మరాఠీ రాని క్యాబ్ డ్రైవర్లు, ఆటో రిక్షా డ్రైవర్లకు ఏడాదిపాటు గ్రేస్ పీరియడ్ విధించారు. ఈ ఏడాదిలోపు వారు తప్పనిసరిగా మరాఠీ నేర్చుకోవాలి. ఇప్పటికే మరాఠీ కోర్స్ పూర్తి చేసిన వారికి ఇటీవలే ప్రభుత్వం సర్టిఫికెట్లు జారీ చేసింది.

vaartha sandhya వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
vaarthasandhya@gmail.com epaper.vaarthasandhya.com

# టాలీవుడ్ నుంచి మరో ప్రేమకథ.. ఆసక్తికరంగా 'సహా' ట్రైలర్!




టాలీవుడ్‌లో మరో విభిన్నమైన ప్రేమకథా చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబైంది. యువ నటులు శివ కుమార్ కాసారం, శ్వేతా లక్ష్మణ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'సహా (లైఫ్ ఆఫ్ సంజు)' . నిశాంత్ దోటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను తేజేశ్వర్ వేల్పుచర్ల నిర్మించారు. ఇందులో ప్రజన పాండ్య, మహిపాల్, సునీల్ వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబరు 4న వైభవంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.సంజు అనే ఒక యువకుడి జీవిత ప్రయాణమే ఈ చిత్రానికి ప్రధాన ఆధారం. తన జీవితంలో ఎదురైన తొలిప్రేమ, బ్రేకప్ ఇచ్చే బాధ, మధుర జ్ఞాపకాలు, దైనందిన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఇందులో ఎంతో సహజంగా చూపించారు. ఇది కేవలం ఒక సినిమాగా కాకుండా ప్రతి ఒక్కరి మనసుకు హత్తుకునే భావోద్వేగాల ప్రయాణంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ప్రముఖ నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ సినిమాను సంయుక్తంగా విడుదల చేస్తుండటంతో ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.




# ఇరుముడి' విజయం పరిశ్రమలో అందరికీ పండగే : మెగాస్టార్ చిరంజీవి



మాస్ మహారాజ్ రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' సినిమా ఘనవిజయం సాధించడంపై టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా చిత్ర యూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఒక సినిమా విజయం సాధిస్తే అది ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరికీ పండుగ లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు.'ఇరుముడి' సినిమా ఆసాంతం ఎంతగానో ఆకట్టుకుందని చిరంజీవి తెలిపారు. ముఖ్యంగా త్రినాథ్ పాత్రను తన భుజాన వేసుకుని రవితేజ అద్భుతమైన నటన కనబరిచారని కొనియాడారు. దర్శకుడు శివ నిర్వాణ సినిమాను ఎంతో లోతుగా, భావోద్వేగాలతో తెరకెక్కించి అద్భుతమైన ప్రతిభ చూపించారని ప్రశంసించారు. ఈ చిత్రంలో నటించిన చిన్నారి బేబీ నక్షత్ర భవిష్యత్తులో మరింత ఉజ్వలమైన విజయాలు అందుకోవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ తో పాటు చిత్రంలో నటించిన సాయికుమార్, ప్రియా భవానీ శంకర్, సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ సహా నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ చిరంజీవి తన అభినందనలు తెలిపారు. ఈ పరిశ్రమ అందరిదీ.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి! అంటూ 'లైవ్ అండ్ లెట్ లీవ్' అనే నినాదాన్ని ఆయన మరోసారి గుర్తుచేశారు.

# అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం




ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన హీరో అగ్రకథానాయకుడు అల్లు అర్జున్ మరో ఘనత సాధించారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 'షోస్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, సినిమాలో కథ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాలీవుడ్, దక్షిణాది సినిమా లేదా మరే ఇతర ప్రాంతీయ సినిమా అయినా సరే.. బాక్సాఫీస్ వద్ద ఆదరణ పొందాలంటే కథే ప్రధానం. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా హిట్ అవుతుంది. కొత్త కథను ప్రేక్షకులకు అందించడమే అన్నిటికంటే ముఖ్యం' అని అల్లు అర్జున్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమాల్లోని నటీనటుల స్టార్‌డమ్ కంటే కూడా సరైన కథే చిత్ర విజయాన్ని నిర్ణయిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జనవరి నుంచి 2026 మార్చి వరకు సినిమాలు, ఓటీటీ, క్రీడలు, సంగీతం, టెలివిజన్.. ఇలా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది తారల జాబితాను 'షోస్టాపర్స్' పేరుతో ఫోర్బ్స్ ఇండియా తాజాగా విడుదల చేసింది.

ఈ లిస్ట్‌లో ఇండస్ట్రీకి చెందిన పలువురు నటీనటులు చోటు దక్కించుకున్నారు. అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్ బచ్చన్, మోహన్ లాల్, రజనీకాంత్, రామ్ చరణ్, షారుక్ ఖాన్, ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్, ఏఆర్ రెహమాన్, బాబీ దేవోల్, దుల్కర్ సల్మాన్, మాధవన్, రణ్‌వీర్ సింగ్, రిషబ్ శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనా రనౌత్ ఇందులో ఉన్నారు.

# అలాంటి పాత్రలు నాకొద్దు



నటి ఎస్తర్ నోరోన్హా గుర్తుందా గుర్తుందా.? ఆమె ఒకప్పుడు సినిమాలు చేసి మెప్పించింది. ప్రస్తుతం ఓ వైపు హీరోయిన్ గా చేస్తూనే మరో వైపు సెకండ్ హీరోయిన్ గా సినిమాలు చేస్తుంది. భీమవరం బుల్లోడు వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పుడు, ఆమెను సంప్రదాయబద్ధమైన, డీసెంట్‌గా కనిపించే పాత్రలలో చూశామని, తర్వాత ఆమె బోల్డ్ క్యారెక్టర్స్‌లో కనిపించడంపై ఆసక్తికరమైన ప్రశ్నలు ఎదురయ్యాయి. దీనికి ఎస్తర్ ఆసక్తికర సమాధానం చెప్పింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఎస్తర్ నోరోన్హా మాట్లాడుతూ.. తన ట్రాక్ మార్చుకోవడానికి ప్రధాన కారణం వృత్తిపరమైన ఎదుగుదలే అని తెలిపింది. నేటి కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌లను కేవలం ఒక వస్తువులా, హీరో పక్కన ఉండే అందమైన అలంకరణ వస్తువులా చూస్తున్నారని ఆమె అభిప్రాయపడింది. "నేను ఒక ఎడ్యుకేటెడ్ పర్సన్‌ని. అబిలిటీ ఉన్న ఆర్టిస్ట్‌ని. ట్రెన్డ్ ఆర్టిస్ట్‌ని" అని చెప్పిన ఎస్తర్, తనలోని నవరసాలు, అలాగే మరికొన్ని ప్రతిభలు ఉన్నాయని తెలిపింది. "నువ్వు ఓన్లీ నీ నేవల్ చూపి, ఓన్లీ క్లీవేజ్ చూపి, ఓన్లీ రెండు డాన్స్‌లు చేసి వెళ్లిపో" అంటే తాను అది మాత్రమే కాదని స్పష్టం చేశారు.గతంలో తాను నటించిన భీమవరం బుల్లోడు వంటి సినిమాల్లో కూడా తనకు రెస్పెక్ట్‌ఫుల్‌గా, నీట్‌గా, డీసెంట్‌గానే పాత్రలు దక్కాయని గుర్తు చేసుకున్నారు. అయితే, "నువ్వు ఓన్లీ హీరోయిన్‌లానే జస్ట్ ఒక వస్తువులా ఉండిపో, హీరో మెయిన్ ఉంటారు, వాళ్ళందరూ ఉంటారు, నువ్వు జస్ట్ అలా వచ్చి వెళ్ళిపో, నువ్వు చిన్న చిన్న డ్రెస్సులు వేసుకో, మనం చెప్పినట్టు చెయ్" అని చెప్పే పాత్రలు తనకు వద్దని ఎస్తర్ కుండబద్దలు కొట్టారు. అలాంటి పాత్రలు చేయడానికి తనకు ఆసక్తి లేదని, అవి తనను కేవలం అందానికే పరిమితం చేస్తాయని ఆమె తెలిపింది.అందుకే, సవాలుతో కూడిన, పర్ఫార్మెన్స్‌కు ఆస్కారం ఉన్న, మంచి స్క్రిప్ట్ ఉన్న పాత్రలను ఎంచుకోవడానికే తాను మొగ్గు చూపుతానని తెలిపింది. తాను చేసిన ప్రతి సినిమా, మొదటి చిత్రం వెయ్యి అబద్ధాలు నుంచి ఇప్పటి వరకు దేవుడి దయ వల్ల అట్టర్ ఫ్లాప్ లేదా ఎవరూ చూసి తిట్టుకునే సినిమా లేదని గర్వంగా చెప్పింది. "చిల్లర చిల్లర రీజన్స్ వల్ల నేను ఇది ఇలా ఉంది కాబట్టి నేను చెయ్యను అంటే అది నా ఫూలిష్‌నెస్" అని ఎస్తర్ తెలిపారు. అనేక మంది కళాకారులకు కెరీర్‌లో అలాంటి ఒక్క రోల్ కూడా రాదని, తనకు బ్యాక్ టు బ్యాక్ తన క్యాలిబర్‌ను ప్రశ్నించే, సవాలు చేసే పాత్రలు వస్తున్నప్పుడు "ఐ ఫీల్ మోర్ ప్రివిలేజ్డ్ అండ్ మోర్ ఆనరడ్" అని చెప్పుకొచ్చింది. ఒక సింహం వేటాడకుండానే జింకను తెచ్చి ఇచ్చినట్లుగా, తాను వెతుక్కుండానే మంచి అవకాశాలు తన వద్దకు వస్తున్నాయని ఆమె తెలిపింది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.